TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.




ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 46 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . శనివారం 03 జనవరి 2026 వెల 4:00


## ఉధృతంగా మేడారం మహా జాతర పనులు

**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితీ) :**

మేడారం మహా జాతర పనులు ఉధృతంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మేడారం మహా జాతరకు విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. 251 కోట్ల రూపాయలతో మేడారం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం గద్దెల విస్తరణకు 101 కోట్ల రూపాయలను కేటాయించింది. ప్రస్తుతం ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నాలుగు వేల టన్నుల గ్రానైట్ తో గద్దెల ప్రాంగణ నిర్మాణ పనులను చేపట్టారు.

మేడారం జాతర పనులలో వేగం 750 కోయ వంశీయుల పేర్లకు సంబంధించిన ఏడు వేలకు పైగా శిల్పాలు రూపకల్పన చేశారు. 46 స్తంభాలతో 271 చదరపు కిలోమీటర్ల విస్తీర?ంలో ప్రాకారాన్ని నిర్మించారు. 8 స్తంభాలతో వృత్తాకార గద్దె నిర్మాణం చేపట్టారు.40 అడుగుల వెడల్పుతో మూడు స్వాగత తోరణాలు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణాన్ని నిర్మించారు. పూజారుల సంఘం ఆమోదంతో అన్ని పనులను వేగవంతం చేశారు.

వందల ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గద్దెల నిర్మాణం గతంలో చూసిన మేడారానికి ప్రస్తుతం చూడబోయే మేడారానికి చాలా తేడా ఉంటుందని, మేడారం మహా జాతర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో జరపడానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, మంత్రి సీతక్క లు పనులను పర్యవేక్షిస్తున్నారు. వందల ఏళ్ల పాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గద్దెలను శాశ్వతంగా నిర్మాణం చేశారు. జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు మేడారం జాతర ఘనంగా జరగనున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలను సిద్ధం చేస్తున్నారు.

అన్ని శాఖల పనులలో స్పీడ్ ఇదిలా ఉంటే మేడారం జాతరలో పాల్గొనే అన్ని శాఖలు పనులలో స్పీడ్ పెంచాయి. నేడు వచ్చే



మేడారం జాతరను సమర్ధవంతంగా నిర్వహించాలని మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు. మేడారంలో ఏర్పాటుచేసిన పోలీసు అధికారుల సమీక్ష సమావేశంలో ఐజి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు లక్షలాది ప్రజలు తరలివస్తారని, దానికనుగుణంగా పార్కింగ్ సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి ఎంతో దూరం నుండి భక్తులు వస్తారని వారికి దర్శనం సాఫీగా జరిగేలా తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత జాతరలో పనిచేసిన అనుభవం ఉన్న అధికారులు ఆయా జోన్ లలో,సెక్టార్ లలో తిరిగి పని చేయాలని సూచించారు. జాతరకు అవసరమైన సిబ్బందిని తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మేడారం జాతర సందరరేగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచన చేశారు. మేడారం జాతరకు వైద్య శాఖ చేపట్టవలసిన చర్యలు వైద్యశాఖ కూడా మేడారం మహా జాతరకు సన్నద్ధమవుతోంది. మేడారం మహా జాతరలో వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యతతో కూడిన వైద్య సేవలను అందించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాల వైద్యశాఖ ఉన్నతాధికారులు నిర?యించారు. నేడు మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో వైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టవలసిన చర్యలపై ఉమ్మడి వరంగల్ ఆరు జిల్లాల డీఎంహెచ్వో లు, సూపరింటెండెంట్ లు, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్తలు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

మేడారం జాతరకు స్పెషలిస్ట్ వైద్యులు ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మేడారం జాతర విధులలో ప్రభుత్వ వైద్యశాలలలోని స్పెషలిస్ట్ వైద్యులను నియమించుకోవాలని నిర?యించారు. ములుగు జిల్లాకు దగ్గరగా ఉన్న ములుగు, నర్సంపేట, భూపాలపల్లి మెడికల్ కళాశాలల మరియు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల స్పెషలిస్ట్ వైద్యులను డిప్యుటేషన్ చేసుకోవాలని నిర?యించారు. వైద్య సిబ్బందిని, టెక్నీషియన్లను పూర్తిస్థాయిలో డిప్యూట్ చేసుకోవాలని నిర?యం తీసుకున్నారు.

## ప్రధాన ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోతే సభకు ఎందుకు రావాలి?: హరీశ్ రావు



**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితీ)**హైదరాబాద్: సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు, సభాపతి వైఖరికి నిరసనగా సమావేశాల బహిష్కరణకు నిర?యం తీసుకున్నామని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటకు వచ్చామని అన్నారు. ఈ సందరరేగా గన్ పార్కు వద్ద హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారని, బిఎసిలో నిర?యాలు ఒకటైతే.. సభలో పెట్టింది మరొకటి అని తెలియజేశారు. ముఖ్యమంత్రి సభను బూతుల మయం చేశారని, సిఎం వ్యాఖ్యలపై నిరసనకు ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకపోతే సభకు ఎందుకు రావాలి? అని.. ముఖ్యమంత్రిని విమర్శించవద్దని స్పీకర్ ఎలా అంటారు? అని ప్రశ్నించారు. మూసీ కంటే ముందు సిఎం నోరు ప్రక్షాళన చేయాలని, అసెంబ్లీని సిఎం గాంధీభవన్, సిఎల్పి భేటీలా మారుస్తున్నారని మండిపడ్డారు. తాము ప్రశ్నిస్తే సిఎం అడ్డగోలుగా మాట్లాడుతున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. సిఎం మాట్లాడిన అనంతరం మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ వాకౌట్ చేశారు. బిఆర్ఎస్ నిరసన గన్ పార్కు వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బైఠాయించారు. సభాపతి పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ సభ్యులు నినాదాలు, అసెంబ్లీ నుంచి గన్ పార్క్ వద్దకు వెళ్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన చేశారు. బిల్లులపై చర్చకు దూరంగా ఉండాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిర?యం తీసుకున్నారు.

## నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కమిటీ




**న్యూఢిల్లీ, జనవరి 02 (నిజాయితీ) :**

తెలుగు రాష్ట్రాల నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కమిటీ

న్యూఢిల్లీ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నెలకొన్న నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర జల్ శక్తి శాఖ కమిటీని నోటిఫై చేసింది. ఈ కమిటీకి కేంద్ర జల సంఘం ఛైర్మన్ నేతృత్వం వహించనున్నారు. కమిటీలో సభ్యులుగా తెలంగాణ, ఎపి నీటి పారుదలశాఖ ఉన్నతాధికారులు ఉండనున్నారు. కృషా?, గోదావరి బోర్డుల ఛైర్మన్లకు కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించారు. ఎన్‌డబ్ల్యూడిఎ చీఫ్ ఇంజినీర్, సిడబ్ల్యూసి చీఫ్ ఇంజనీర్ కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.


## డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత



**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితీ) :**

మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోవడం గత కొంతకాలంగా జరుగుతున్న విషయం తెలిసిందే. కేంద్రం చేపట్టిన ఆపరేషన్లలో పలువు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోవడం.. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతోంది. తాజాగా మావోయిస్టు అగ్రనేత బర్సే దేవా తెలంగాణ డిజిపి ఎదుట లొంగిపోయారు. మరో 15 మంది మావోయిస్టులతో కలిసి బర్సే దేవా లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా బర్సే బాధ్యతలు నిర్వర్తించారు. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీలో బర్సే కీలకంగా ఉన్నారు. మావోయిస్టు పార్టీ సాయుధ బలగాల వ్యవహారాలను చూస్తున్నారు. కాగా, హిడ్మా, బర్సే దేవా ఛత్తీస్‌గఢ్‌లో ఒకే గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మావోయిస్టులకు ఆయుధాల సరఫరాలో దేవా కీలక పాత్ర పోషించారు. ఎన్ని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు నుంచి బర్సే దేవా బృందాన్ని పోలీసులు తీసుకువచ్చారు. బర్సే లొంగుబాటు వివరాలను డిజిపి శివధర్ రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించనున్నారు.

## పాపగల్ లో ఐమక్స్ లైట్ల ఏర్పాటు హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు



**పాపగల్, జనవరి 02 (నిజాయితీ) :**

నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం పాపగల్ గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ సాల్వాది కూర్మయ్య ఉప సర్పంచ్ షేక్ జాలిల్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. గతం కొంతకాలంగా ఐమాక్స్ లైట్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పేర్కొన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్ గా పదవులు పొందిన కొన్ని రోజుల్లోనే ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు జిల్లాకు బిఆర్ఎస్ హయాంలో ఏం ఒరగబెట్టారు: జూపల్లి




**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితీ) :**

హైదరాబాద్: బిఆర్ఎస్ పలాయన వాదం పాటిస్తోందని మంత్రి జూపల్లి కృషా?రావు తెలిపారు. సెషన్ ను బాయ్ కాట్ చేయడం పలాయన వాదమే అని అన్నారు. ఈ సందరరేగా ఆయన అసెంబ్లీలో మీడియాతో మాట్లాడుతూ.. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏం జరిగిందో గుర్తుందా? అని.. ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఖతం అయ్యే పరిస్థితి వచ్చిందని, అందుకే సిఎం రేవంత్ రెడ్డిపై అబాండాలు వేసి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ బండారం బయటపడుతుందనే సెషన్ ను బాయ్ కాట్ డ్రామా ఆడారని, బిఆర్ ఎస్ హయాంలో కృషా? జలాల విషయంలో అన్యాయం జరిగిందని మండిపడ్డారు. అసెంబ్లీకి మాజీ సిఎం కెసిఆర్ వచ్చినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికారని జూపల్లి పేర్కొన్నారు. పాలమూరు జిల్లాకు బిఆర్ఎస్ హయాంలో ఏం ఒరగబెట్టారని, అయినా మీరు ఎందుకు తప్పించుకుంటున్నారు? అని ప్రశ్నించారు. తోలు తీస్తామని బయట అనడం కాదు.. అసెంబ్లీకి వచ్చి చర్చించండని, గతంలో మంత్రి కోమటి రెడ్డి, సంపత్ విషయంలో మీరు వ్యవహరించిన తీరును గుర్తుతెచ్చుకోండని జూపల్లి కృషా?రావు సూచించారు.

## కుమ్మరులు రాజకీయంగా, ఆర్థికంగా బలపడాలి : డిఇఓ

**నాగర్‌కర్నూల్, జనవరి 02 (నిజాయితీ) :**

శాలివాహనులు (కుమ్మరులు) ఆర్థికంగా, రాజకీయంగా బలపడాల్సిన అవసరం ఉందని, ఇందుకు ఐక్యతగా ముందుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు నిర్వహించే సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

మానవ జీవితంలో మట్టి పాత్రల వినియోగం ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రజలు మళ్లీ మట్టి పాత్రల వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. మట్టిని నమ్ముకుని జీవిస్తున్న కుమ్మరులు తమ కులవృత్తిని కొనసాగిస్తూనే రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందరరేగా కుమ్మర సంఘం జిల్లా





అధ్యక్షులు రఘుబాబు మాట్లాడుతూ, కుమ్మరులు సంఘటితంగా ఉంటేనే హక్కులు సాధించగలమన్నారు. ఐక్యతే అభివృద్ధికి మూలమని, రాజకీయ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక శాతం కుమ్మరులకు అవకాశం కల్పించేలా ఒత్తిడి తేవాలన్నారు. మన కులం వ్యక్తి అభ్యర్థిగా నిలుచున్న చోట మనమే పోటీగా నిలబడకూడదన్నారు. పార్టీలకతీతంగా మన అభ్యర్థి గెలుపుకోసం సహకరించుకోవాలన్నారు. మనపై నమ్మకం ఉండి మనల్ని గెలిపించిన వారికి కుల మతాలకు అతీతంగా సేవాలాందించాలని జిల్లా గౌరవ అధ్యక్షులు చందుపట్ల వెంకటయ్య అన్నారు. మనుషులంతా ఒక్కటే అనే దోరనితో ప్రజలకు సేవలందించినప్పుడే గ్రామస్థాయి



నుండి పార్లమెంట్ వరకు కొనసాగే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో సమాజ అభ్యున్నతి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కుమ్మర్లు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ అందుకు సమానమైన గుర్తింపు పొందలేక పోతున్నామని జిల్లా సంఘం ముఖ్య సలహాదారు గుండూర్ శ్యామ్ అన్నారు. కుమ్మర్ల ఐఖ్యతా లోపమే అందుకు ప్రధాన కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. కుమ్మర్ల సంఘాల పరంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి మూడు నెల్లకు, ఆరు నెల్లకు సమావేశాలు నిర్వహించుకొని తమ సమస్యల పట్ల సంఘటితంగా కార్యాచరణలు నిర్వహించడం ద్వారా మాత్రమే ప్రభుత్వం, పాలక వర్గాలు, వివిధ రాజకీయ పార్టీలు కుమ్మర్ల ఉనికిని గుర్తించే అవకాశముంటుందని తద్వారా మాత్రమే ఆర్థిక రాజకీయ అవకాశాలను అందిపుచ్చుకోగలుగుతామని, వీటన్నిటికి మూలం ఐఖ్యత ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ఎపిడి శ్రీనివాస్, పోలీస్ పాండు, పోలస్ ప్రభాకర్, మంతటి మాజీ ఎంపిటీసి రాజేశ్వరి, కరెంట్ వెంకట్, రవి, సంఘం ఉపాధ్యక్షులు మధునాగుల సుల్తాన్, బొడ్డుపల్లి జంగయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ బొడ్డుపల్లి రాములు, నూతన సర్పంచ్‌లు సూగూరు శ్రీనివాసులు, వాసుదేవుడు, ఉపసర్పంచ్‌లు మధునాగుల సుధాకర్, బొడ్డుపల్లి శాంతయ్య, 27 మంది నూతన వార్డు సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, ఆయా తాలుకాల సంఘం కన్వీనర్లు, కుమ్మరి కుల వృత్తిదారుల, మహిలలు, యువకులు విశేషంగా పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక



**వనపర్తి, జనవరి 02 (నిజాయితి) :** జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో అక్రమ మైనింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యల అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టేందుకు కావాల్సిన అన్ని చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ సూచన మేరకు జిల్లాలో అక్రమ మైనింగ్ ను సీసీ కెమెరాల ద్వారా అరికట్టేందుకు కీలకమైన మార్గాలను గుర్తించాలని పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖ అధికారులకు సూచించారు. సంబంధిత కీలకమైన ప్రాంతాలను ప్రభుత్వానికి నివేదించిన తర్వాత ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ పై పర్యవేక్షణ కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పోలీస్, ఇరిగేషన్, రవాణా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ మైనింగ్ రవాణాను అరికట్టేందుకు సీసీ కెమెరాల అమర్చుటకు కీలకమైన ప్రాంతాలను గుర్తించి మైనింగ్ శాఖకు నివేదించాలని సూచించారు. సమావేశంలో మైనింగ్ శాఖ ఏడి గోవిందరాజులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిఐ కృష్ణయ్య, ఇతర

## రోవర్స్ పరికర పనితీరు పై పకడ్బందీగా శిక్షణ పొందాలి

### అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్



**వనపర్తి, జనవరి 02 (నిజాయితి) :** భూ కొలతలు అత్యంత ఖచ్చితత్వంతో కొలిచే రోవర్స్ పరికర పనితీరు పై పకడ్బందీగా శిక్షణ పొందాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్ అన్నారు. తెలంగాణ సి.డి.ఎల్.ఎ నిర్దేశించిన మేరకు భూ భారతి చట్టం ప్రకారం భుదార్ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద వనపర్తి జిల్లాలోని 15 మండలాల్లోని 70 గ్రామాల్లో ఎంజైమెంట్ సర్వే నిర్వహించేందుకు రోవర్స్ యంత్రాలను పంపడం జరిగింది. జనవరి, 1, 2వ తేదీల్లో రెండు రోజుల పాటు జిల్లాలోని 10 మంది సర్వేయర్లను పోలీస్ పరేడ్ మైదానం లో చంద్రకాంత్ ట్రైనర్ శిక్షణ ఇవ్వగా శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రివర్స్ యంత్రాన్ని ఉపయోగించి భూ కొలతలు ఏవిధంగా చేయాలి ఎలాంటి ప్రామాణికలు తీసుకోవాలి అనే అంశాలను బాగా నేర్చుకోవాలని ఏమైనా అనుమానాలు ఉంటే నివ ృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాకు (3) రోవర్స్ యంత్రాలు రావడం జరిగిందని అత్యంత ఖచ్చితరవంతో కొలిచే రోవర్స్ యంత్రాలను ఎలా ఉపయోగించాలో తరువాత కాలంలో లైసెన్స్ పొందిన సర్వేయర్లకు సైతం శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. భూభారతి కింద వనపర్తి జిల్లాలోని 70 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు గా ఎంజైమెంట్ సర్వే చేసి భుదార్ నెంబరు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎ.డి.సర్వే ల్యాండ్ పి. శ్రీనివాస్, ఎస్.డి.యం శిల్ప, సర్వేయర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## కురువ భీమయ్య కుమారుడు వీరేష్ ఆర్మీ జాబ్



**గద్వాల, జనవరి 02 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండ లం, బలిగెర గ్రామానికి చెందిన కురువ భీమయ్య కుమా రుడు. కురువ వీరేష్ పేదరికం పక్కనపెట్టి పట్టుదలతో కుటుం బ ప్రోత్సాహంతో బలిగేర కు చెందిన ఆణిముత్యం ఇండియా ఆర్మీ జాబు సాధించారు. గ్రామ పెద్దలు బంధుమి త్రులు స్నేహితులు అభినందనలు తెలియజేస్తూ..బలిగేర గ్రామ పెద్దలు జి.రామక ృష? నాయుడు పూలమాలవేసి శాలువతో సన్మానిం చడం జరిగింది. రామక ృష? నాయుడు మాట్లాడుతు.. మన గ్రామానికి పేరు ప్రతిష్టలు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తూ కురువ వేసిన ఆదర్శంగా తీసుకుని మిగతా ఉన్న స్టూడెంట్ గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. మార్మ్యాల గ్రామం నుండి ఆర్మీలో జాబు సంపాదించాడు అంటే మామూలు విషయం కాదని గ్రామ పెద్దలు, వారి ఉపాధ్యాయులు, మిత్రులు అన్నారు. అలాగే అందరూ అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఆర్.నాగరాజు, పి.వీరేష్, బి.శంకర్, కురువ చిన్న భీమన్న, భీమేష్, రామంజి,సురేష్, ధానేల్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిని ప్రశంసించిన ఉపాధ్యాయులు

### జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో కొల్లాపూర్ పాఠశాలకు రెండో బహుమతి




**ఎర్రవెల్లి, జనవరి 02 నిజాయితి :** జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన లో భాగంగా జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కొల్లాపూర్ నుండి నాగర్ కర్నూల్ జిల్లా స్థాయిలో 28 29 30 మూడు రోజులపాటు నిర్వహించిన ప్రయోగాలు ప్రాజెక్టు ప్రదర్శనలో జిల్లా స్థాయిలో వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్నేటివ్ లో భాగంగా డీఎన్ఏ నిర్మాణము ఫంక్షనింగ్ లో నైన్త్ క్లాస్ ఇంగ్లీష్ మీడియం బి వైష?వి విద్యార్థి మంచి ప్రతిభ కనపరచడంతో జిల్లా స్థాయిలో రెండవ బహుమతిగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్ కుమార్ చేతుల మీదుగా మెమొంటాను షీల్డ్ ను బహుమతి ప్రధానం చేశారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ ప్రాంతం నుండి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు జెడ్ పి గర్ల్స్ హైస్కూల్ జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయురాలు వనజ ఎస్ఏ బయో సైన్స్ ఉపాధ్యాయుడు మధ్యల క ృష?య్య పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురా లు తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## వ్యవసాయ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలి



**వనపర్తి, జనవరి 02 (నిజాయితి) :** వనపర్తి జిల్లాకు మంజూరైన వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రం సమీపంలోని పెద్దగూడెం గ్రామ శివారులో గల వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించి, సమస్యలపై ఆరా తీశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బీసీ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా మారాయన్నారు. 2022లో రాష్ట్రంలో రెండు కళాశాలలు మంజూరు కాగా ఒకటి కరీంనగర్, మరొకటి వనపర్తికి మంజూరు కావడం జరిగిందని, ఏ విద్య సంస్థకైనా సంవత్సరాలు గడిచే కొద్దీ సదుపాయాలు మెరుగు పడతాయని, కానీ జిల్లాకు మంజూరైన కళాశాల విషయంలో మాత్రం సౌకర్యాలు మెరుగు పరచకపోగా కళాశాలనే జిల్లా నుంచి తరలిపోయే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. జిల్లాలో ఉన్న నాయకులు ఈ కళాశాలపై ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదని, అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఇలా మహామహులు ఉన్నప్పటికీ కళాశాల తరలిపోయే ప్రమాదం ఉందన్న సోయి మరిచారా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే కళాశాలను సందర్శించి పక్కాభవనం నిర్మించాలని, అలా చేస్తేనే కళాశాల ఇక్కడి నుంచి తరలిపోకుండా ఉంటుందని, లేని పక్షంలో బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, రాఘవేందర్ గౌడ్, అస్కని రమేష్, చెలిమిల్ల రామన్ గౌడ్, రమేష్ గౌడ్, కురుమూర్తి, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల వినూత్న ప్రచారం



**నాగర్‌కర్నూల్, జనవరి 02 (నిజాయితి) :** డాక్టర్ బూర్గుల రామక ృష? రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మిడ్జిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య సహకారంతో మీ కళాశాల విద్యార్థులను డిగ్రీ కళాశాలలో చేర్పించాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా అధ్యాపకులు రాఘవేంద్ర రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి వారినీ బూర్గుల రామక ృషా?రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతి ఒక్కరూ చేరాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య గారూ క్విజ్ పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య మాట్లాడుతూ జడ్చర్ల పట్టణంలో అతి పెద్ద కళాశాల అని, స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాల అని,మరియు డాక్టరేట్ కలిగిన అధ్యాపకులు ఉన్నారని చెప్పారు.మా అధ్యాపకులు క్విజ్ పోటీలు నిర్వహించి,కళాశాలలో చేరడం అనేది ఒక వినూత్న ప్రచారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి సుకన్య,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, రాఘవేంద్ర రెడ్డి, నాగరాజు,శివుడు, ఆదిల్,నరసింహ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయంత,అక్తర్, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కోటాను 25 శాతానికి పెంచే బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలి.




**నాగర్‌కర్నూల్ జనవరి 02 (నిజాయితి) :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ ముందర డా.అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో దళితుల సింహ గర్జన మహా ధర్నా చేపట్టడం జరిగింది.ఈ ఇట్టి ధర్నాను ఉద్దేశించి అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం విజయ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ 25 శాతానికి పెంచి బిల్లును అసెంబ్లీలో పెట్టి చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.జనాభాలో 25 శాతం ఎస్సీ జనాభా ఉండగా కేవలం 15 శాతమే అమలు కావడం జరుగుతుందని కావున పెరిగిన జనాభా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ 25 శాతానికి పెంచాలన్నారు.సహకార సంస్థలలోని పిఎసిఎస్, డిసిసిబి,టెస్కాబ్ లలో చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు లేక కనీసం ఒక్కరు కూడా డిసిసిబి లోకి అడుగు పెట్టలేక పోతున్నారని కావున డైరెక్టర్లతో పాటు ఎస్సీలకు చైర్మన్,ఉప చైర్మన్ పదవులు ఇవ్వాలన్నారు.రిజర్వేషన్ కోటాను పెంచిన తర్వాతే ఎంపిటీసీ,జడ్పీటీసీ, మున్సిపల్,గ్రేటర్ హైదరాబాద్ లాంటి ఎన్నికలు, విద్యా,ఉద్యోగాలు రిజర్వేషన్ శాతాన్ని అమలు చేసిన తర్వాతనే విడుదల చేయాలన్నారు.ఎస్సీ కార్పోరేషన్ నిధులను పక్కదారి పట్టకుండా నిధులు 100 శాతం ఖర్చు చేయాలన్నారు.ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ఎస్సీ,ఎస్టీ పై దాడులు జరుగుతున్నాయని సరైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమానికి ముస్లిం హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి నిజాం మద్దతు తెలిపారు. అంబేద్కర్ సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఎత్తపు చంద్ర స్వామి, జిల్లా కార్యదర్శి జిలకర బాలస్వామి, ఉపాధ్యక్షులు నరిగె నరేందర్, సహాయ కార్యదర్శి చింతపల్లి శివశంకర్,పాదాల రాములు,జిల్లా నాయకులు,డి కాశన్న,జెట్టి చంద్రయ్య,కావలి రామకృష్ణ, హుస్సేన్, ,పి రాము, కళాకారులు అవుట సోమన్న పాల్గొన్నారు.

## బిసి రిజరేషన్‌లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు



**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితి) :** బిసి రిజర్వేషన్‌ల అంశంపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక చర్చ నిర్వహించి బిసి రిజర్వేషణ్‌లను పెంచిన తర్వాతనే ఎంపిటిసి, జెట్పీటిసి, మున్సిపాల్ ఎన్నికలు నిర్వహించాలని బిసి జెఏసి డిమాండు చేసింది. ఈ మేరకు జెఏసి నేలతు శుక్రవారం రాష్ట్ర అపెంబ్లీ ఆవరణలో అఖిలపక్షం నేతలతో బేటి అయ్యారు..చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, బిజేపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు, ఎంఐఎం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కౌసర్ మొయునుద్దీన్‌లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరిపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని జేఏసీ నేతలు కోరారు. సీఎం నేతృత్వంలో అఖిలపక్ష బృందం ప్రధాని నరేంద్ర మోదీని కలిసేలా చర్యలు తీసుకోవాలని విజఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై అకిలపక్ష నేతలు సానుకూలంగా స్పందించారని, అసెంబ్లీలో చర్చ జరిపేందుకు కృషి చేస్తామని, బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించే దిశగా మద్దతు ఇస్తామని వారు హామీ ఇచ్చినట్లు బీసీ జేఏసీ తెలిపింది. ఈ భేటీలో బీసీ జేఏసీ, వివిధ కుల, యువకజన, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం




**నాగర్‌కర్నూల్, జనవరి 02 (నిజాయితి) :** సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి విస్తృత సమావేశం సిఐటియు కార్యాలయం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జరిగినది. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా నవంబర్ 1 నుంచి 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందని అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లు 2025 మరియు ఇన్సూరెన్స్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులు ప్రోత్సహించటం రైతులకు నష్టం కలిగించే విధంగా రైతు చట్టాలు అమలు చేయాలని ప్రయత్నించటం అంతేకాకుండా వామపక్షాల పోరాటంతో వ్యవసాయ కూలీల కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి దాని స్థానంలో విబిజి రాంజీ పథకాన్ని తెచ్చి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపుమాపాలని చూస్తున్న బీజేపీ ప్రజా వ్యతిరేక నిర?యాలపై దేశవ్యాప్తంగా క్షేత్రస్థాయి వరకు విస్త ృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి వరకు విస్త ృత ప్రచారం నిర్వహిస్తామని, జిల్లా కేంద్రంలో గ్రామ గ్రామంలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులను కలిసి ప్రజా వ్యతిరేక న్యాయాలను విశితంగా ప్రచారం చేస్తామని అదేవిధంగా ఈనెల 10 11 తేదీలలో ప్రతి మండల కేంద్రంలో జిపి జాత నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించి ఈ నెల 19న జిల్లా కేంద్రంలో రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులతో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు ఉపాధ్యక్షులు వి పర్వతాలు పొదిలి రామయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు రైతు సంఘం నాయకులు నరేందర్ గౌడ్ పాల్గొన్నారు

## విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ, జనవరి 02 (నిజాయితి) :** వెల్దండ మండలం నారాయణపూర్ తాండకు చెందిన రాత్లావత్ మధు గారి నివాసం ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సంఘటనా స్థలాన్ని స్వయంగా సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందరరేగా మధు గారికి ధైర్యం చెప్పిన గోలి శ్రీనివాస్ రెడ్డి మానవతా దృక్పథంతో రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెల్దండా మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,మాజీ సర్పంచ్ అంజి నాయక్, గ్రామ నాయక్ శ్రీను,వార్డు సభ్యులు క ృష్ణ,స్థానిక నాయకులు రవి, భుజంగం, రమేష్, ప్రసాద్, వినోద్, శ్రీధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిడ్మాను మోసం చేసి చంపారు.. సంచలనం సృష్టిస్తున్న మావోయిస్టుల లేఖ



**హైదరాబాద్ :** మావోయిస్టు పార్టీకి మాస్టర్‌మైండ్‌గా పేరున్న మద్వి హిడ్మాఎన్‌కౌంటర్ బూటకమని మావోయిస్టు పార్టీ విడుదల చేసింది. ఇప్పుడు ఈ లేఖ తెలుగు రాష్ట్రాల్లో సంచలనం స ృష్టిస్తున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లకు చెందిన ఓ కాంగ్రెస్ నేత చేసిన మోసం వల్లే హిడ్మా చనిపోయారని ఆ ఆపార్టీ అల్లూరి సీతారామారాజు డివిజన్ అధికార ప్రతనిధి విప్లవ్ పేరుతో లేఖ విడుదల చేశారు. హిడ్మాకు హాస్పిటల్‌లో వైద్యం అందిస్తానని నమ్మబలికి పోలీసులకు సమాచరమిచ్చి కాల్చి చంపారన్నారు. ఆ ద్రోహి ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారని లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు హిట్ లిస్టులో ఉన్న రాజకీయ నాయకులకు ప్రజా కోర్టులుతో శిక్ష తప్పదని, ఖబర్దార్ కాంట్రాక్టర్లు, రాజకీయనాకులు అంటూ హెచ్చిరించారు.కాగా, మావోయిస్టు పార్టీ కీలక నేత, పీపుల్స్ గెరిల్లా సుప్రీం లీడర్, ఎర్రదళం సేనాధిపతి మద్వి హిడ్మా అలియాస్ సంతోష్ ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. అతనితోపాటు భార్య రాజే పోలీసుల తూటాలకు నేలకొరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొరకరాని కొయ్యగా మారిన సేనాధిపతి హిడ్మాపై దేగ కన్నెసి, అనేక కోవర్టు ఆపరేషన్లు జరిపిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లోని మారెడుమిల్లి అడవుల్లో అతని ప్రస్థానానికి తెరపడింది. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారెడుమిల్లి మండలం టైగర్ జోన్ ప్రాంతంలోని నల్లూరు జలపాతం వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో హిడ్మాతోపాటు ఆయన భార్య రాజే(డీవీసీఎం), లక్మల్ అలియాస్ చైతు, మల్లా అలియాస్ మల్లలు, కమ్లూ అలియాస్ కామ్లేశ్ మ ృతిచెందిన విషయం తెలిసిందే.


# ప్రతిపక్షం ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా.. : జగదీష్ రెడ్డి




**హైదరాబాద్ :** ఇవాళ అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలు ఇవ్వలేకపోయింది. ఈ అంశంపై సీఎం మాట్లాడిన తర్వాత మాట్లాడేందుకు బీఆర్ఎస్‌కు అవకాశం ఇవ్వలేదు. బీఆర్ఎస్ సభ్యులు ముఖ్యమంత్రిని దూషిస్తున్నారని, ముఖ్యమంత్రిని దూషిస్తానంటే మైక్ ఇవ్వనని స్పీకర్ చెప్పారు.
దాంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అయితే 'ముఖ్యమంత్రిని విమర్శిస్తానంటే మైక్ ఇవ్వను' అన్న స్పీకర్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తప్పుపట్టారు. 'ముఖ్యమంత్రిని విమర్శించకపోతే ప్రతిపక్షం ఎక్కడున్నా ముఖ్యమంత్రికి డబ్బా కొడుతదా..?' అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వకపోవడం ఏంటని నిలదీశారు.సభ్యులు ముఖ్యమంత్రిని పొగడడానికి సభకు వస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మూసీ కంపును అంతా తీసుకొచ్చి తన నోటి ద్వారా అసెంబ్లీలో వదిలిండని విమర్శించారు. ప్రధానమైన ప్రతిపక్షంగా తాము ప్రజల తరుపున ప్రశ్నలు అడుగుతామని అన్నారు. పేద ప్రజల ఇళ్లు కూలకొడితే వాళ్లకు అండగా ఉంటామని చెప్పారు.
ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు దాడిచేసి, మాకు మైక్ ఇవ్వకుండా వేరే ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వడం ఏంటని మండిపడ్డారు. సబితా ఇంద్రారెడ్డిగారు, సునీతా లక్ష్మారెడ్డిగారు మూసీ ప్రస్తావన తీసుకురాగానే వారి మైక్ కట్ చేశారని చెప్పారు. స్పీకర్ వైఖరికి నిరసనగా తాము సభను బాయ్ కాట్ చేశామని తెలిపారు.

# జ్యువెలరీ షాప్‌కు కన్నం వేసేందుకు విఫలయత్నం.. పోలీసులు రావడంతో పరారైన దుండగులు

**వినాయక నగర్, జనవరి 02 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజులుగా దోపిడీ దొంగలు పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు. గత వారం రోజులుగా జిల్లా కేంద్రంలో దోపిడీ దొంగలు విరుచుకుపడుతున్నారు. డిసెంబర్ 27వ తేదీన రెండు ఏటీఎం సెంటర్ లను దోచుకుపోయిన ఘటనలో పోలీసు బ ృందాలు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన జరిగిన రెండు రోజుల అనంతరం మళ్లీ స్థానిక ఖలీల్ వాడి ప్రాంతంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏటీఎం డ్యూటీ కి ఎదిరించిన మరో ఘటన వెలుగు చూసింది.ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులకు మళ్లీ తాజాగా దోపిడీ యత్నం మరొ ఘటన గురువారం అర్ధరాత్రి అనంతరం వెలుగు చూసింది. నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైతు బజార్ సమీపంలో గల శ్రీగణేష్ జ్యువెలరీ షాప్ ను




దోచుకునేందుకు దుండగులు విఫల యత్నం చేశారు. అర్ధరాత్రి అనంతరం ముఖాలకు ముసుగులు ధరించి ఉన్న ముగ్గురు సభ్యులు జ్యువెలరీ షాపు వద్దకు వచ్చి ఇనుప రాడ్లతో షట్టర్ ను ధ్వంసం చేసి పైకి లేపే లోనికి దూరెందుకు ప్రయత్నించారు.
అదే సమయంలో నైట్ పెట్రోలింగ్ సిబ్బంది అటువైపుగా రావడాన్ని గమనించిన దుండగులు అక్కడి నుండి పరారయ్యారు. అయితే పోలీసు సిబ్బంది సైతం వారిని పట్టుకునేందుకు ప్రయత్నించిన దుండగులు తప్పించుకున్నట్లు తెలిసింది. విషయం తెలియడంతో ఏసీబీ రాజా వెంకట్ రెడ్డి, నగర సీఐ శ్రీనివాస్ రాజ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై షాపు యజమాని వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడో టౌన్ ఎస్సై హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# యూరియా కొరతపై చర్చ పెట్టాలి.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాయిదా తీర్మానం



**హైదరాబాద్,జనవరి 02 (నిజాయితి) :** రాష్ట్రంలో యూరియా కొరతపై శాసనసభలో బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులు, ఎరువుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానల వల్ల కలుగుతున్న నష్టాలపై సభలో వెంటనే చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్ కోరారు.మరోవైపు యూరియా కొరతపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ప్రాంగణంలో నిరసన తెలిపారు. షాపుల్లో దొరకని యూరియా యాప్‌ల్లో దొరుకుతుందా?, కాంగ్రెస్ వచ్చింది.. యూరియా కొరత వచ్చిందని ప్లకార్డులు ప్రదర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులతో శాసన సభకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. ప్లకార్డులతో లోనికి వెళ్లవద్దని సూచించారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది. నేను మాట్లాడిన తర్వాతనే మీకు సరెండర్ లీవ్‌ల డబ్బులు వచ్చాయి.. ఇప్పుడు యూరియా మీద కూడా రైతుల పక్షాన మాట్లాడితేనే యూరియా వస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# కొత్తగూడెం జిల్లాలో ఇంజనీరింగ్‌కాలేజీ బస్సు బోల్తా



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 02 (నిజాయితి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంజినీరింగ్ కాలేజీ బస్సు బోల్తా పడింది. అశ్వాపురం మండలం మొండికుంట వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ బస్సు మణుగూరు నుంచి పాల్వంచకు వెళు ్తుండగా అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాద సమయంలో 60 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. కాగా, గాయపడిన విద్యార్థులను భద్రాచలంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన వ్యక్తిని పరామర్శించిన సర్పంచ్

**తెల్కపల్లి, జనవరి 02 (నిజాయితి) :** చికిత్స అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన వ్యక్తిని పరామర్శించి తెల్కపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ ధైర్యం చెప్పారు.
గత వారం రోజుల క్రితం తెల్కపల్లికి చెందిన వెలిజాల పర్వతాలు ఆరోగ్యం పూర్తిగా విషమించడంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మూత్ర పిండాలు, ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్యం పాలైన పర్వతాలుకు వైద్యులు అందించిన చికిత్సతో కొంత వరకు మెరుగైన కారణంగా ఇంటికి పంపించారు. మందులు వాడుతో కొద్ది రోజులు విశ్రాంతి తీసకోవాల్సిందిగా వైద్యులు సలహా ఇచ్చారు. ఇదిలా ఉండగా ఏలాంటా ఆస్తులు లేని పర్వతాలు రోజు స్థానికంగా హమాలీ పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకనే వాడు. అతను మంచాన పడటంతో తీవ్ర ఇబ్బందలకు గురైన కుటుంబ పరిస్థితిని



తెలిసిన సర్పంచ్ ఈ విషయంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సరైన సహకారం అందేలా చూస్తామని బరోసా కల్పించారు. ఈ సందర్భంలో సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, వార్డు సభ్యులు మక్బూద్ తదితరులు ఉన్నారు.

# స్కూటీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు.. దంపతులు అక్కడికక్కడే మృతి

**ముసరాంబాగ్, జనవరి 02 (నిజాయితి) :** ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టిన ఘటనలో దంపతులు




అక్కడికక్కడే మ ృతిచెందారు. బస్సు ఢీకొట్టడంతో స్కూటీ బస్సువైపునకే పడిపోయింది. దాంతో బస్సుకు తగిలి ఇద్దరి తలలకు తీవ్ర గాయాలవడంతో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ నగరంలోని ముసారాంబాగ్ ప్రాంతంలో గత రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మ ృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. తిరుపతిరావు, వెంకటమ్మ దంపతులు మలక్‌పేట్ ప్రాంతంలో ఉంటున్న తమ కూతురిని చూసేందుకు సూర్యాపేట నుంచి వచ్చారు. గురవారం రాత్రి స్కూటీపై బయటకు వెళ్లారు. ఈ క్రమంలో మూసారాంబాగ్ హైటెక్ గార్డెన్ సమీపంలో.. వారు ప్రయాణిస్తున్న స్కూటీని దిల్?సుఖ్?నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.

# గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన

**హైదరాబాద్, జనవరి 02 (నిజాయితి) :** స్పీకర్ గడ్డం ప్రసాద్ ఏకపక్ష వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అసెంబ్లీ నుంచి గన్‌పార్క్ వద్దకు కాలినకడన వచ్చిన ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. స్పీకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడీ రాజ్యం అంటూ నినాదాలు చేశారు. ఇది శాసనసభనా? గాంధీ భవనా అంటూ



బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అంతకుముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో మూసీ సుందరీకరణ అంశంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఎం వ్యాఖ్యలపై చర్చించేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. కానీ అందుకు స్పీకర్ నిరాకరించడంతో బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు.

# కొండగట్టు ఆలయ అభివృద్ధి పనులు వెంటనే పునరుద్ధరించండి: ఎల్.రమణ



**కొండగట్టు, జనవరి 02 (నిజాయితి) :** ఉత్తర తెలంగాణలో అతిపెద్ద దేవాలయం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి ఆలయం మాదిరిగానే వేములవాడ, కొండగట్టు ఆలయాలను అభివ ృద్ధి చేయాలని కేసీఆర్ భావించారని తెలిపారు. అందుకే ఆలయ అభివ ృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా ఇచ్చారని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొండగట్టు ఆలయ పనులను నిలిపివేసిందని విమర్శించారు. ఈ జీవో నిలుపుదలపై సమీక్ష చేశారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కొండగట్టు ఆలయ పరిధిలోకి 600 ఎకరాల భూమిని తెచ్చారని.. కానీ ప్రొసీడింగ్స్ అమలు చేయడం లేదని ఎల్.రమణ తెలిపారు. ఘాట్ రోడ్డు నిర్మాణం, పలు అభివ ృద్ధి పనుల కోసం రూ.500 కోట్లు ఇస్తామని కేసీఆర్ చెప్పారని అన్నారు. ఆ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరారు.

# సీఎం వ్యాఖలకు నిరసన..

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్

**హైదరాబాద్,జనవరి 02 (నిజాయితి) :** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ వాకౌట్ చేశారు. రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ సుందరీకరణపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం జరిగింది.ముందుగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. మూసీ సుందరీకరణ పనుల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తే




బీఆర్ఎస్ ఊరుకోదని హరీశ్‌రావు హెచ్చరించారు. అవసరమైతే బుల్డోజర్ల కింద పడుకుని కూల్చివేతలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణకు అసలు బడ్జెట్ ఎంత? దానికి ఎక్కడి నుంచి డబ్బులు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కొందరు కడుపులో విషం తగ్గించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. దీనిపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.
మూసీ ప్రక్షాళనను హరీశ్‌రావు వ్యతిరేకించలేదని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన విషయంలో ఎలా ముందుకెళ్తారని అడిగారని వివరించారు. మా సభ్యులు ముఖ్యమంత్రిని కించపరిచినట్లు మాట్లాడలేదని స్పష్టం చేశారు. ప్రశ్నోత్తరాలకు ఇంత సమయం వద్దని.. స్వల్పకాలిక చర్చ చేపట్టాలని కోరామని తెలిపారు. దీనికే ముఖ్యమంత్రికి అంత అక్కసు ఎందుకని ప్రశ్నించారు. అయితే ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై మాట్లాడేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ తగినంత సమయం ఇవ్వలేదు. దీనికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

# మూసీ, ఈసా ఇప్పుడు నదులు కావు.. సీవరేజ్ ప్లాంట్లు: అక్బరుద్దీన్ ఒవైసీ



**వికారాబాద్,జనవరి 02 (నిజాయితి) :** మూసీ ప్రక్షాళనతో నిరుపేదల బతుకులు చితికిపోవద్దని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన ఎక్కడి నుంచి ఎక్కడి వరకు చేస్తారని ప్రశ్నించారు. వికారాబాద్ నుంచి గండిపేట వరకు ప్లాన్స్ ఏంటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మూసీ ప్రక్షాళనపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళన వికారాబాద్ నుంచి చేస్తారా మధ్యలో నుంచి చేస్తారా అని ప్రశ్నించారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉందని అడిగారు. ప్రపంచంలో కాలుష్యంలో మూసీ 8వ స్థానంలో ఉందని తెలిపారు.మూసీ ఈసా నదులు కావు.. అవి ఇప్పుడు సీవరేజ్ ప్లాంట్లు అని అక్బరుద్దీన్ విమర్శించారు. నగరంలోని మురుగు అంతా మూసీ నదిలోకే వెళ్తోందని తెలిపారు. గండిపేట జలాశయంలో కూడా మురుగు నీరు కలుస్తుందని అన్నారు. దశాబ్దాల కింద నిర్మించిన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లో పూడిక తీసి, వాటి సామర్థ్యం పెంచాలని కోరారు. నీటి నిల్వ సామర్థ్యం పెంచితే గోదావరి జలాలను తరలించవచ్చని తెలిపారు. చార్మినార్ వద్ద మూడేళ్ల కిందట మొదలుపెట్టిన పెడస్ట్రేరియన్ ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు.

TGTEL/25/A3750
... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక


# జేఎన్‌టీయూ హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్య



**అమరావతి :** ఏపీలో మరో మరో విద్యార్థి ఆత్మహత్యచేసుకున్నాడు,. విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ వర్సిటీ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. రాత్రి వరకు అందరు విద్యార్థులతో కలిసి మెలసి ఉల్లాసంగా మెలిగిన ఉదయ్ వెంకట తేజ వర్సిటీ వసతిగ ృహంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వర్సిటీలో ఈఈఈ రెండో సంవత్సరం చదువుతున్న వెంకట తేజ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వర్సిటీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు హాస్టల్‌కు చేరుకుని మ ృతదేహాన్ని పరిశీలించారు. హాస్టల్ వార్డెన్, సహచర విద్యార్థులతో పోలీసులు వివరాలు సేకరించారు. మ ృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

# టీటీడీ ట్రస్టులకు రూ.20 లక్షల విరాళం



**తిరుమల :** టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ.10 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీంకు రూ.10 లక్షలు చొప్పున విరాళం శుక్రవారం అందింది. హైదరాబాద్ కు చెందిన రైడాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో వంగల హర్షవర్ధన్ రూ.10లక్షలు వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ కు, గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ డైరెక్టర్ నేలబొట్ల శుభ సౌజన్య రూ. 10 లక్షలు బాలాజీ
ఆరోగ్యం వరప్రసాదిని స్కీం కు డీడీలను అందజేశారు. ఈ మేరకు రూ. 20 లక్షల డీడీలను టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడుకు శుక్రవారం ఆ సంస్థల ప్రతినిధుల తరుపున తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ అందజేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిపై అచంచలమైన భక్తితో టీటీడీ ట్రస్టులకు భక్తులు విరాళాలు అందించడం పట్ల ఛైర్మన్ బీ ఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రేమ వివాహం.. యువకుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన యువతి బంధువులు



**ఏలూరు :** ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిని అతడి భార్య కుటుంబసభ్యులు స్తంభానికి కట్టేసి కొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలోని ముసునూరులో ఈ దారుణ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లాకు చెందిన సాయిచంద్ సాయి దుర్గ గత ఎనిమిదేండ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల సాయిదుర్గ తన ప్రేమ విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేసింది. అయితే విషయం తెలుసుకున్న యువతి కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెళ్లికి ససేమిరా అని చెప్పారు. దాంతో సాయిచంద్, సాయిదుర్గ రెండు రోజుల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. దాంతో మరింత ఆగ్రహానికి లోనైనా సాయిదుర్గ కుటుంబసభ్యులు సాయిచంద్‌పై దాడికి పాల్పడ్డారు. కాగా బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సాయిదుర్గ కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కోనసీమ జిల్లా కలెక్టర్‌కు తప్పిన పెను ప్రమాదం



**ఆత్రేయపురం :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌కు పెను ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబురాల్లో భాగంగా పడవ పోటీల నిర్వహణ సన్నాహకాలను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ మహేశ్‌కుమార్.. అదుపు తప్పి నీటిలో పడిపోయారు. అక్కడే ఉన్న ఈతగాళ్లు ఆయన్ను రక్షించి, వేరే పడవలోకి ఎక్కించారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఆత్రేయపురం మండలం పులిదిండిలో పడవ పోటీలు నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారు. వీటికి సంబంధించి ట్రయల్ రన్ పోటీలను శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ ట్రయల్ రన్‌ను పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ వెళ్లారు. ఈ క్రమంలోనే అదుపుతప్పిన ఆయన కాల్వలో పడిపోయారు. అక్కడ ఉన్న ఈతగాళ్లు వెంటనే అప్రమత్తమై కాల్వలో దూకి ఆయన్ను రక్షించారు. అనంతరం వేరే పడవలోకి ఎక్కించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# 250 వీధికుక్కలకు విషమిచ్చి చంపిన పంచాయతీ కార్యదర్శి.. పోలీసులకు జంతు ప్రేమికుల ఫిర్యాదు




**ఎన్టీఆర్ జిల్లా:** ఎన్టీఆర్ జిల్లాలో దారుణం జరిగింది. జి.కొండూరు మండలం వెలగలేరు గ్రామంలోని 250 వీధికుక్కలకు పంచాయతీ కార్యదర్శి విషమిచ్చి హతమార్చాడు. డిసెంబర్ 27వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలగలూరు మండలంతో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉండేది. అయితే రెండు మూడు రోజులుగా వీధికుక్కలు అస్సలు కనిపించడం లేదు. దీంతో స్థానికులకు అనుమానం వచ్చింది. కుక్కలు కనిపించడం లేదని తెలిసిన జంతు సంరక్షణ ప్రతినిధులు.. ఆరా తీయగా.. అసలు విషయం తెలిసింది. దాదాపు 250 వీధికుక్కలను గ్రామ పంచాయతీ సిబ్బంది విషపూరితమైన ఇంజెక్షన్లు ఇచ్చి చంపేశారని.. అనంతరం ఎవరికీ తెలియకుండా వాటిని గ్రామ శివారులో గుంతలు తీసి పాతిపెట్టినట్లుగా తెలుసుకున్నారు. ఈ దారుణానికి సంబంధించిన ఆధారాలను సేకరించిన రత్న జంతుసేవా సంస్థ ప్రతినిధులు వెంటనే వెలగలేరు గ్రామ పంచాయతీ కార్యదర్శిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర?యం తీసుకున్నారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి, సంబంధిత సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

# బొలెరోను ఢీకొన్న ఐచర్ వ్యాన్.. ఇద్దరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం




**సత్యసాయి జిల్లా :** సత్యసాయి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మడకశిర మండలం ఆగ్రంపల్లి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున బొలెరో వాహనాన్ని ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది.

# తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం.. కేంద్రం కీలక నిరయం



**అమరావతి :** తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. విభజన తర్వాత అన్ని సమస్యలకు పరిష్కారం చూపిన కేంద్రం.. నీటి వివాదంలో మాత్రం ఆచితూచి అడు గులు వేస్తుంది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పడిన తెలంగాణకు నీటి పంపకాల విషయంలో తేడా వస్తే వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయో కేంద్రానికి బాగా తెలుసు. ఈ క్రమంలోనే జల వివాదాల పరిష్కారానికి జల్‌శక్తి శాఖ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది
నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కీలక నిరయం తీసుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాషాల పరిష్కారానికి కేంద్ర జల సంఘం ఛైర్మన్ నేత ృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది. కమిటీలో సభ్యులుగా క ృషా-గోదావరి బోర్డుల ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్, సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉన్నారు. రెండు రాష్ట్రాల జల వనరుల శాఖ ఉన్నతాధికారులకు కూడా ఇందులో స్థానం కల్పించారు. కమిటీలో ఏపీ నుంచి నలుగురిని, తెలంగాణ నుంచి నలుగురిని సభ్యులుగా చేర్చారు. ఏర్పాటైన కమిటీని నోటిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది జల్‌శక్తి శాఖ గత11 ఏళ్లుగా..గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలున్నాయి . సహకార సమాఖ్య విధానంతో ఈ సమస్య పరిష్కారానికి అనేక సూచనలు చేసింది. దీనిపై అనేక సార్లు అధికారులను క ృషా, గోదావరి బోర్డులు సమావేశం నిర్వహించాయి. రెండు రాష్ట్రాల నుంచి వారి వారి వాదనలు విన్నాయి . అంతే కాకుండా 2025 జూలై 16న ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో కీలక భేటీ కూడా నిర్వహించారు. ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం,బనకచర్ల ప్రాజెక్టుతో పాటు వరదల సమయంలో మిగులు జలాలపై కూడా భేటీలో చర్చ జరిగింది. టెక్నికల్ సమస్యలు పరిష్కారమైతేనే నీటి కేటాయింపులపై తుది నిర?యానికి వచ్చి రెండు రాష్ట్రాలకు న్యాయం చేయడానికి వీలుంటుంది. అందులో భాగంగానే 2025 జూలై 16న జరిగిన భేటీలో ముందు సాంకేతిక నిపుణులను నియమించి ఆచరణ సాధ్యమైన సూచనలు చేయాలని కోరారు. ఈ నేపథ్యంలోనే.. ఏపీ, తెలంగాణ మధ్య ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ క ృషి చేయనుంది. డిసెంబర్ 2025లో నామినేషన్..2025 జూలై 16న జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, ముందుగా తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేసింది. డిసెంబర్ 2025లో తన నామినేషన్లను పూర్తి చేసి అధికారుల జాబితాను కేంద్రానికి పంపింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. మరో వైపు 2026 జూలై వరకు క ృషా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం పొడిగించింది. అపెక్స్ కౌన్సిల్ నిరయాల మేరకు నూతనంగా ఏర్పాటైన ఈ కమిటి ఇప్పటి వరకు జరిగిన విచారణను పరశీలించి.. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి జల వివాదాల పరిష్కారానికి తుది నివేదికను కేంద్రానికి అందించనుంది. ఫలితంగా వివాదాలకు తెరపడి.. రెండు రాష్ట్రాల్లో తాగునీరు, సాగు నీరు అందబోతుంది.

# వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్-హైకోర్టు కీలక ఆదేశాలు



**విజయవాడ:** వైసీపీ నేత వల్లభనేని వంశీకి బిగ్ రిలీఫ్. మాచవరం పోలీసు స్టేషన్ లో నమోదైన కేసులో కొంత కాలంగా వంశీ అజ్ఞాతంలోకి వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వంశీ పైన ఉన్న కేసుల్లో అరెస్ట్ అయ్యారు. సుదీర్ఘ కాలం జైలులో ఉన్నారు. తరువాత బెయిల్ పైన బయటకు వచ్చారు. కాగా, కిందటి నెలలో మాచవరం పోలీసు స్టేషన్ లో వంశీ పైన మరో కేసు నమోదైంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వల్లభనేని వంశీకి హైకోర్టులో రిలీఫ్ దక్కింది. వంశీని ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ డిసెంబరు 17న విజయవాడ మాచవరం స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదైంది. వంశీతో పాటు మరి కొందరి పేర్లను పోలీసులు నిందితులుగా నమోదు చేశారు. గత ఏడాది జూన్ 7న సునీల్‌పై దాడి చేయాలని వంశీ తన అనుచరులను రెచ్చగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ఆయన అనుచరులు సునీల్‌పై దాడి చేశారని కేసు నమోదైంది. ఈ కేసులో ఇటీవల వల్లభనేని వంశీ ఇంటికి వెళ్లిన పోలీసులు సమన్లు ఇచ్చేందుకు ఇవ్వాలనుకున్నారు. ఆ సమయంలో ఆయన ఇంట్లో లేరు. వంశీ అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం సాగింది. కాగా, అటె ముందస్తు బెయిల్ కోసం వల్లభనేని వంశీ హైకోర్టును ఆశ్రయించారు. పిటీషన్ లో పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలంటూ వంశీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌ను లంచ్ మోషన్‌గా విచారణ చేయాలని అభ్యర్థించారు. అయితే, పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేసేందుకు నిరాకరించిన హైకోర్టు.. మాచవరం పోలీస్ స్టేషన్‌లో నమోదై న కేసు వివరాలను తమ ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. కాగా, హైకోర్టులో విచారణలో భాగంగా కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. వంశీని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ వెకేషన్ బెంచ్ విచారణ చేస్తుంది అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో వంశీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. వంశీ ఫోన్ కూడా స్విచాఫ్ చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఇప్పుడు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో వంశీకి రిలీఫ్ దక్కనుంది.

# గుంటూరు విజయవాడ నగరాలకు భారీ శుభవార్త చెప్పిన రాజధాని అమరావతి



**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాజధాని అమరావతిపై ఫోకస్ చేస్తుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల నిరయంతో ఏపీ రాజధాని ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేశారు. రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలేదు. దీంతో రాజధాని అమరావతిపై నీలినీడలు కమ్ముకున్నాయి. అక్కడ అంతకు ముందు జోరుగా జరిగిన నిర్మాణాలు నిలిచిపోయాయి. రియల్ ఎస్టేట్ మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. విజయవాడ-గుంటూరులలో మళ్ళీ రియల్ బూమ్‌ఎంతోమంది కాంట్రాక్టర్లు, రియల్టర్లు తీవ్ర నష్టాలలో మునిగిపోయారు. ఇక తాజాగా కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అభివ ృద్ధి పనులు ఊపందుకోవడంతో మళ్ళీ విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో రియల్ వ్యాపారం కొత్త ఊపిరి పోసుకుంటుంది. విజయవాడ-గుంటూరు జాతీయ రహదారి ఇప్పుడు రియల్ ఎస్టేట్ కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. 2014 తర్వాత గతంలో టీడీపీ పాలించిన సమయంలో కనిపించిన ఉత్సాహం మళ్లీ ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది. వారం రోజుల్లో 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజగత వారం రోజుల్లోనే ఈ కారిడార్‌లో దాదాపు 20కిపైగా కొత్త అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులకు భూమిపూజ జరగడం మళ్ళీ ఈ ప్రాంతం అభివ ృద్ధి చెందుతుంది అన్న భావనకు ఊపిరి పోస్తుంది. రాజధాని నిర్మాణ పనుల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేకద ృష్టి సారించడంతో మళ్ళీ రాజధాని అమరావతి ప్రాంతంపై ప్రజల ద ృష్టి మళు ృతుంది. సొంతింటి కలను నిజం చేసుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ప్రాంతంవైపు మొగ్గు చూపుతున్నారు. పెరిగిన నిర్మాణాల జోరుముఖ్యంగా కాజ, మంగళగిరి, పెదకాకాని పరిసరాల్లో ఆధునిక నిర్మాణాల జోరు అధికమైంది. ఇక్కడ కేవలం సాధారణ అపార్ట్‌మెంట్లే కాకుండా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లకు కూడా డిమాండ్ విపరీతంగా పెరిగింది. హైవేకు ఇరువైపులా సర్వీస్ రోడ్ల విస్తరణతో పాటు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వేగం పెరిగింది. ఏడాది కాలంగా స్తబ్దుగా ఉన్న మార్కెట్ ఒక్కసారిగా పుంజుకుని, కొనుగోలుదారుల సందడితో కళకళలాడుతోంది. నివాస ప్రాంతాలకే కాకుండా కమర్షియల్ స్పేస్‌కు కూడా ఇక్కడ భారీగా గిరాకీ ఏర్పడింది. మల్టీప్లెక్స్‌లు, కార్పొరేట్ హాస్పిటల్స్, ప్రధాన బ్రాండెడ్ షోరూమ్‌లు ఈ హైవే వెంట పెట్టేందుకు ఆసక్తి చూపు తున్నాయి. భూముల ధరలు అధికంగా ఉన్నప్పటికీ, భవిష్యత్తులో ఈ ప్రాంతం ఒక భారీ పెడుతున్నారు.

# డోన్ట్ మిస్.. గుడ్ ఛాన్స్: ఏపీలోని అన్ని స్కూళ్లల్లో 5 నుంచి

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర కూటమి ప్రభుత్వం.. తల్లిదండ్రులకు గుడ్ న్యూస్ చెప్పింది. వారి పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ కోసం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో మరో విడత ప్రత్యేక శిబిరాలను నిర్వహించబోతోంది. ఈ ఆధార్ క్యాంపులు ఈ నెల 5వ తేదీన ఆరంభం కానున్నాయి. 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి. నవంబర్, డిసెంబర్ లల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు జరిగాయి. అయినప్పటికీ- ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకోని పిల్లల సంఖ్య లక్షల్లో ఉంటోంది. మొత్తం 16.51 లక్షల మంది విద్యార్థులు ఉండగా.. ఇప్పటివరకు 5.94 లక్షలు పూర్తయ్యాయి. ఇంకా 10.57 లక్షలు పెండింగ్ లో ఉన్నాయి. వారి ఆధార్ కార్డులు అప్‌డేట్ కాలేదు. దీంతో మరో విడత తమ పిల్లల ఆధార్ కార్డు అప్ డేట్ చేసుకోవడానికి తల్లిదండ్రులకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. వారందరూ కూడా తమ ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే కార్డు ఇన్ యాక్టివ్ అవుతుంది. 5 నుంచి 17 సంవత్సరాల లోపు పిల్లలు తమ బయోమెట్రిక్, ఇతర వివరాలను ఈ క్యాంపుల ద్వారా అప్‌డేట్ చేసుకోవచ్చు. 15 నుంచి 17 ఏళ్ల జూనియర్ కాలేజ్ విద్యార్థులు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలి.




బయోమెట్రిక్ అప్ డేట్ లేకపోతే నీట్, జేఈఈ వంటి పరీక్షలకు అనుమతి లభించకపోవచ్చు.
విద్యార్థులు తమ సమీప పాఠశాల / జూనియర్ కాలేజీలో జరిగే ఆధార్ స్పెషల్ క్యాంప్‌కు హాజరుకావాలి. పాఠశాలలు, కాలేజీ సిబ్బంది ఈ విషయంపై విద్యార్థులను అవగాహన కల్పించాలి. వారికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఈ క్యాంపుల సమయంలో నియమిత సిబ్బందిని ఇతర పనులకు నియమించకూడదు.

## 50 కుక్కలను ఇంట్లో పెట్టి తాళం వేసి.. 20 రోజులుగా నరక యాతన



**తిరునెల్వేలి జిల్లా:**యజమాని జైల్లో... ఇంటి తలుపులు మూసుకుపోయాయి... లోపల మాత్రం మూగ జీవాలు ఆకలితో విలవిల్లాడాయి. మనుషుల తప్పిదాలకు జంతువులు ఎలా బలైపోతున్నాయో కళ్లకు కట్టినట్టుగా చూపిస్తోంది ఈ ఘటన. ఒక భూ వివాదం కేసు.. ఒక అరెస్ట్.. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోక పోవడంతో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 50కి పైగా శునకాలు 20 రోజులు విలవిలాడిపోయాయి. ఆకలికి అలమటించి పోయి చివరకు నాలుగు కుక్కలు మ ృతి చెందాయి. ఈ విషాద ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఏ జరిగిందో చూడండితమిళనాడు రాష్ట్రంలోని తిరునెల్వేలి జిల్లా రామాయపట్టి ప్రాంతంలో చోటుచేసుకున్న ఓ సంఘటన జంతు సంక్షేమంపై తీవ్ర ఆందోళనను కలిగిస్తోంది. ఈ ప్రాంతానికి చెందిన అళగేశన్ తన నివాసంలో 50కి పైగా శునకాలను పెంచుకుంటూ వస్తున్నాడు. అయితే, భూ వివాదానికి సంబంధించిన కేసులో 20 రోజుల క్రితం దచ్చనల్లూర్ పోలీసులు అతడిని అరెస్ట్ చేయడంతో, అతని ఇంట్లో ఉన్న శునకాలు యజమాని లేకుండా ఒంటరిగా మిగిలిపోయాయి.అళగేశన్ అరెస్ట్ అయిన వెంటనే, మొదట్లో ఇరుగుపొరుగువారు రెండు రోజుల పాటు శునకాలకు ఆహారం, నీరు అందించినట్లు తెలుస్తోంది. అయితే, ఆ తర్వాత ఎవ్వరూ బాధ్యత తీసుకోకపోవడంతో శునకాలు తీవ్రమైన ఆహార లేమికి గురయ్యాయి. ఇంటి తలుపులు మూసి ఉండటంతో బయటకు వెళ్లే అవకాశం లేకుండా, లోపలే నరకయాతన చూశాయి. తిండి లేదు, నీళ్లు లేక శునకాలు క్రమంగా బలహీనపడ్డాయి.

కొన్ని రోజులుగా ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు అనుమానంతో జంతు సంక్షేమ కార్యకర్తలకు సమాచారం అందించారు. వారు పోలీసులకు తెలియజేసి ఇంటిని తెరిచి పరిశీలించగా, నాలుగు శునకాలు ఆకలితో మ ృతి చెందినట్లు గుర్తించారు. మరికొన్ని శునకాలు అత్యంత బలహీన స్థితిలో ఉండగా, కొన్ని శునకాలు జీవించేందుకు తోటి శునకాల మ ృతదేహాలపై ఆధారపడాల్సి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఇంట్లో పెంచుతున్న శునకాలలో జర్మన్ షెపర్డ్, లాబ్రడార్, రోట్వైలర్, గోల్డెన్ రిట్రీవర్ వంటి ఖరీదైన జాతులు కూడా ఉన్నట్లు సమాచారం. సరైన ఆహారం, నీరు, వైద్య సంరక్షణ లేకపోవడంతో శునకాల ఆరోగ్య పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు పేర్కొన్నారు.

సమాచారం అందిన వెంటనే పలు జంతు సంక్షేమ సంస్థలు ఘటనాస్థలానికి చేరుకున్నాయి. మిగిలిన శునకాలకు తక్షణమే ఆహారం, నీరు అందించి, ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వాటిని ఊటీలోని షెల్టర్లు, సంరక్షణ కేంద్రాలకు తరలించే ప్రక్రియను ప్రారంభించారు.ఈ ఘటనపై మానూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, యజమాని అళగేశన్‌తో పాటు శునకాల సంరక్షణ బాధ్యత తీసుకున్న వ్యక్తుల పాత్రపై కూడా విచారణ చేపట్టారు. యజమాని అరెస్ట్ అయిన తర్వాత శునకాల సంరక్షణకు సరైన ఏర్పాట్లు చేయకపోవడం తీవ్రమైన నిర్లక్ష్యంగా పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు, జంతు హక్కుల కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు


## చనిపోతూ ప్రొఫెసర్ బండారం బయటపెట్టింది



**హిమాచల్ ప్రదేశ్ :**హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని.. ప్రొఫెసర్, తోటి విద్యార్థుల వేధింపులు భరించలేక ప్రాణాలు కోల్పోయింది. చనిపోయే ముందు ఆమె తన ఆవేదనను సెల్ఫీ వీడియోలో రికార్డు చేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.వీడియోలో ఏముందంటేఆ విద్యార్థిని తన చివరి వీడియోలో కాలేజీ ప్రొఫెసర్ అశోక్ కుమార్ తన పట్ల ఎంత అసభ్యంగా ప్రవర్తించేవాడో వివరించింది. క్లాస్ రూమ్‌లోనూ, క్యాంపస్‌లోనూ ప్రొఫెసర్ తనను అనుచితంగా తాకేవాడని, మానసిక వేధింపులకు గురిచేసేవాడని ఆరోపించింది. ఈ విషయాన్ని బయట చెబితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తనను బెదిరించినట్లు ఆమె ఆ వీడియోలో పేర్కొంది. బాధితురాలి తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 18న హర్షిత, ఆక ృతి, కోమలిక అనే ముగ్గురు విద్యార్థినులు తన కూతురిని దారుణంగా ర్యాగింగ్ చేసి కొట్టారు. దీనికి తోడు ప్రొఫెసర్ వేధింపులు కూడా తోడవడంతో ఆమె తీవ్ర ఒత్తిడికి లోనైంది. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం క్షీణించింది. వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం, డిసెంబర్ 26న లూథియానాలోని ఒక ఆస్పత్రిలో ఆమె తుది శ్వాస విడిచింది. మొదట ర్యాగింగ్ కోణంలోనే దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. వీడియో బయటకు రావడంతో ప్రొఫెసర్ అశోక్ కుమార్‌పై కూడా కేసు నమోదు చేశారు.

నిందితులపై భారతీయ న్యాయ సంహిత హిమాచల్ ప్రదేశ్ విద్యా సంస్థల (ర్యాగింగ్ నిషేధ) చట్టం కింద కేసులు నమోదయ్యాయి. కాగా ఈ ఘటనతో తమకు సంబంధం లేదని కాలేజీ యాజమాన్యం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.

## ఫడ్నవీస్‌ను విమర్శించినట్లు ఆరోపణలు.. బీజేపీ పూణే అభ్యర్థిని తొలగింపు



**ముంబై:** మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను ఒక మహిళ గతంలో విమర్శించిన వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. దీంతో ఆ పార్టీ కార్యకర్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో పూణే పౌర ఎన్నికల్లో ఆ మహిళ అభ్యర్థిత్వాన్ని బీజేపీ ఉపసంహరించుకున్నది. పూణే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ), బీజేపీ కలిసి పోటీ చేస్తున్నాయి. వార్డ్ నంబర్ 2 అభ్యర్థిగా ఆర్పీఐకు చెందిన పూజా మోర్ జాదవ్‌కు ఏబీ ఫారాన్ని బీజేపీ ఇచ్చింది. దీంతో ఆమె నామినేషన్ దాఖలు చేశారు.కాగా, మరాఠా కోటా ఆందోళన సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను పూజా జాదవ్ విమర్శించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆమెకు బీజేపీ ఫారం ఇవ్వడంపై ఆ పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో ఆమె నామినేషన్‌ను బీజేపీ ఉపసంహరించుకున్నది. కేంద్ర మంత్రి, పూణే బీజేపీ ఎంపీ మురళీధర్ మోహోల్ దీనిని ధ ృవీకరించారు.

మరోవైపు సోషల్ మీడియా ట్రోల్స్ వల్ల తాను నష్టపోయినట్లు పూజా జాదవ్ వాపోయింది. 'వారు నా గురించి తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేశారు. బీజేపీ సిద్ధాంతాన్ని నేను నమ్మనని చిత్రీకరించడానికి ప్రయత్నించారు.

ఫడ్నవీస్ గురించి వ్యాఖ్యలు చేసింది వేరే అమ్మాయి. సోషల్ మీడియాలో ట్రోల్స్‌ను నాకు ఆపాదించారు. అందుకే నామినేషన్ ఉపసంహరించుకున్నా'


అని ఆమె అన్నారు.

## వివాహిత మహిళతో మాట్లాడినందుకు.. యువకుడిని కొట్టి చంపారు




**జైపూర్:** వివాహిత మహిళతో ఒక యువకుడు ఫోన్‌లో మాట్లాడాడు. ఇది తెలుసుకున్న ఆమె సోదరులు అతడిపై ఆగ్రహించారు. న్యూఇయర్ పార్టీ పేరుతో ఆ యువకుడిని తీసుకెళ్లారు. అతడ్ని కొట్టి చంపారు. రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హనుమాన్‌గఢ్‌కు చెందిన 22 ఏళ్ల పలారామ్ ఒక వివాహిత మహిళతో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఈ విషయం ఆమె సోదరులకు తెలిసింది. దీంతో సోదరితో ఆ యువకుడు మాట్లాడటంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.కాగా, డిసెంబర్ 31న రాత్రి వేళ న్యూఇయర్ పార్టీ పేరుతో ఆ మహిళ ముగ్గురు సోదరులు, వారి స్నేహితులు కలిసి పలారామ్‌ను బయటకు తీసుకెళ్లారు. అతడితో మద్యం తాగించారు. మత్తులో ఉన్న ఆ యువకుడిని పైపులతో దారుణంగా కొట్టారు.మరోవైపు పలారామ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఆసుపత్రికి తరలించేందుకు ఆ వ్యక్తులు ప్రయత్నించారు. అయితే మార్గమధ్యలో అతడు మరణించాడు. ఈ నేపథ్యంలో హైవే సమీపంలో పార్క్ చేసిన కారులో పలారామ్ మ ృతదేహాన్ని వదిలేసి పారిపోయారు.కాగా, గురువారం ఉదయం కారులో మ ృతదేహాన్ని గమనించిన కొందరు వ్యక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మ ృతుడ్ని పలారామ్‌గా గుర్తించారు. మ ృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలతో నిందితులను పోలీసులు గుర్తించారు. మహిళ ముగ్గురు సోదరులను అరెస్ట్ చేసి ప్రశ్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మొబైల్ ఫోన్‌తో వ్యక్తిని స్కాన్ చేసిన పోలీస్.. బంగ్లాదేశీయుడో కాదో గుర్తిస్తుందని వెల్లడి



**లక్నో:** పోలీసులు ఒక ప్రాంతానికి వెళ్లారు. పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ సందర్భంగా ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడు బంగ్లాదేశీయుడో కాదో అన్నది ఆ పరికరం గుర్తిస్తుందని పోలీస్ అధికారి అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 23న కొందరు పోలీసులు, భద్రతా సిబ్బంది కలిసి నిర్బంధ వాహనంలో ఒక ప్రాంతానికి వెళ్లారు. అక్కడ పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ చేపట్టారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు చెందిన వ్యక్తుల ఆధార వివరాలు, ఇతర ప్రతాలు పరిశీలించారు.

కాగా, ఈ సందర్భంగా ఒక పోలీస్ అధికారి ఒక వ్యక్తిని మొబైల్ ఫోన్‌తో స్కాన్ చేశారు. అతడి వీపు వెనుక మొబైల్ ఫోన్ ఉంచారు. ఆ వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్‌లోని పరికరం గుర్తిస్తుందని అన్నారు. వారి పత్రాలు పరిశీలించిన తర్వాత పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు నిర్వహించిన పౌరసత్వ ధ ృవీకరణ డ్రైవ్ విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఒక వ్యక్తి జాతీయతను ధ ృవీకరించే పరికరం, సాంకేతికత నిజంగా ఉన్నదా అన్న ప్రశ్నలు వ్యక్తమయ్యాయి.కాగా, ఆ పోలీసుల తీరు అవమానకరం, అశాస్త్రీయం అని కొందరు మండిపడ్డారు. ఒక వ్యక్తి బంగ్లాదేశీయుడో కాదో అన్నది మొబైల్ ఫోన్ వంటి ఆ పరికరం గుర్తిస్తుందన్న పోలీస్ అధికారి వ్యాఖ్యలపై అధికారిక వివరణ ఇవ్వాలని మరికొందరు డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం.. పరిష్కారానికి కేంద్రం కమిటీ



**గోదావరి :**కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేత ృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోటిఫై చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలో రెండు రాష్ట్రాల జలవనరులశాఖ ఉన్నతాధికారులు, కృష్ణా, గోదావరి నదీ బోర్డుల ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజినీర్, సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజినీర్ సభ్యులుగా ఉన్నారు.

## ఆర్మీ క్యాంప్‌లో భారీ అగ్నిప్రమాదం.. అధికారులు అలర్ట్




**ఉత్తరాఖండ్ :**ఉత్తరాఖండ్ ప్రమాదం చోటుచేసుకుంది. చమోలి జిల్లాలోని జోషిమఠ్ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఔలి రోడ్డులో గల ఆర్మీ క్యాంప్ మంటలు చెలరేగాయి. క్యాంప్ లోపల ఓ దుకాణంలో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగ వ్యాపించింది. ప్రమాద సమయంలో ఆర్మీ క్యాంప్‌లో దాదాపు 100 మంది జవాన్లు ఉన్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. అధికారులు స్పాట్‌లో ఉన్నారు. ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రద్దీ రహదారిపై భారీగా విరిగిపడ్డ కొండచరియలు..



**జమ్ము కశ్మీర్ :**జమ్ము కశ్మీర్ ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. అప్రమత్తమైన వాహనదారులు వెంటనే ప్రాణాలు కాపాడుకునేందుకు అక్కడి నుంచి పరుగులు తీశారు.అద ృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఎవరికీ గాయాలూ కాలేదు. ప్రస్తుతం అక్కడ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని, ఆ కారణంగానే కొండచరియలు విరిగిపడినట్లు స్థానిక మీడియా పేర్కొంటోంది. ఈ ఘటనతో ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇందుకు సంబంధించిన ద ృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు ప్రస్తుతం కొండపై నుంచి బండరాళ్లు కిందకు పడుతూనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యగా హైవేపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు చెప్పారు. ఫలితంగా బారాముల్లా-ఉరి మధ్య రాకపోకలు స్తంభించినట్లు వివరించారు.

## ఐదు నెలల బాలుడి ప్రాణం తీసిన 'పాలు'



**మధ్యప్రదేశ్, జనవరి 2:** ఇండోర్‌లోని భగీరత్‌పురలో ఘోర విషాదం చోటు చేసుకుంది. పాలల్లో కలిసిని కలుషిత మైన నీరు అవ్యాన్ సాహు అనే ఐదు నెలల చిన్నారిఉసురు తీసింది. బాధితుడి తండ్రి సునీల్ సాహు ఒక ప్రైవేట్ కొరియర్ కంపెనీలో పని చేస్తున్నాడు. వీరికి పదేళ్ల క్రితం కింజల్ అనే పాప పుట్టింది. చాలా ఏళ్ల ఎదురు చూపుల తరువాత గత ఏడాది జూలై 8న అవ్యాన్ అనే బాబు జన్మించాడు. పదేళ్ల నిరీక్షణ తర్వాత బాబు పుట్టడంతో ఆ ఇంట్లో పండగ వాతావరణం కనిపించింది. చక్కటి ఆరోగ్యంగా ముద్దుల మూటగడుతున్న చిన్నారిని చూసి అమ్మమ్మ ఎంతో మురిసిపోయింది. అయితే అవ్యాన్ పుట్టిన తరువాత కొన్ని ఆరోగ్య కారణాల రీత్యా తల్లికి పాలు పడలేదు. డాక్టర్ల సలహా మేరకు ప్యాకెట్ పాలు పట్టిస్తున్నారు. రోజూ లాగానే రెండు రోజుల క్రితం బిడ్డకు తమకు సప్లయ్ అయ్యే కుళాయి వాటర్ పట్టి.. పాలు కలిపి తాగించారు. ఆ తర్వాత అవ్యాన్‌కు జ్వరం, డయేరియాలు వచ్చాయి.దీంతో వెంటనే వైద్యుల వద్దకు తీసుకెళ్లగా.. వారు మెడిసిన్ ఇచ్చారు. అయితే తర్వాత ఆదివారం అతడి ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. సోమవారం ఉదయం ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో అవ్యాన్ మృతి చెందాడు. కుళాయి నీరు వడకట్టి, పటికను జోడించడం లాంటి కనీస జాగ్రత్తలు తీసుకున్నా.. కూడా ఘోరం చోటుచేసుకుంది. అవ్యాన్ సాహు మ ృతితో ఆ కుటుంబంలో ఒక్కసారి తీరని విషాదం అలుముకుంది. బిడ్డను కోల్పోయిన తల్లి గుండెలు పగిలేలా విలపిస్తోంది. నీరు కలుషితమైందని తమకెవరూ చెప్పలేదంటూ బాలుడి తండ్రీ సునీల్ కన్నీరు పెట్టుకున్నాడు.ఆ నీరు తాగితే ప్రమాదం అని తెలుసు.. అయినా ప్యాకెట్ పాలలో నీళ్లు కలపి..బాబుకు పట్టించాలని వైద్యులు సలహా ఇచ్చారని సునీల్ తెలిపాడు. అందుకే తాము తాగే నీరు పాలలో కలిపి.. తమ బిడ్డ ప్రాణాలు తీసుకున్నామంటూ సునీల్ కన్నీటి పర్యంతమయ్యాడు. తాము నమ్మిన నీరే బిడ్డ ప్రాణం తీసిందని వాపోతున్నాడు. తాము పేదోళ్లమని, తాము ఎవర్నీ నిందించలేమంటూ బాలుడి అమ్మమ్మ రోదించింది. ఇది మా తలరాత దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా వరుసగా ఏడేళ్లు గుర్తింపు పొందిన ఇండోర్ పట్టణంలోని భగీరత్‌పుర ప్రాంతంలో నర్మదా నది నుంచి వచ్చే పైప్‌లైన్‌లో డ్రైనేజీ నీరు కలిసి తాగునీరు కలుషితమైంది. దీంతో చాలామంది చనిపోయారు. కలుషిత నీరు తాగి డయేరియాతో ఈ మరణాలు సంభవించినట్లు అక్కడి అధికారులు పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా ఆ ప్రాంతంలోని తాగునీరు కలుషితమైనట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. గత పది రోజులుగా పలువురు బాధితులు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతన్నారు. మరోవైపు ఈవిషయంపై దర్యాప్తు నిమిత్తం మధ్యప్రదేశ్ సర్కార్ ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# విప్లవాత్మక నిర్ణయాలకు ఇదే సమయం !

క్యాలెండర్లు మారుతూ ఉంటాయి. అయితే ప్రజల జీవితాలు ఏ మేరకు మారాయి..ఎంతమేరకు మనం చేసిన పాలన ప్రజల ఇతోధిక అభివృద్ధికి దోహదపడిందో అన్నది పాలకులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఏటేటా ప్రజల జీవనం ఛిద్రం అవుతున్నా, సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం వల్ల దేశం నానాటికీ దిగజారి పోతోంది. అన్ని రంగాలు కుదేలవుతున్నాయి. ప్రధానంగా విద్య,వైద్యరంగాల్లో పెనుమార్పులు ఏవీ కానరావడం లేదు. ఇదంతా కేవలం పాలకలు లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే చూడాలి. ప్రభుత్వాలు వస్తున్న ఆదయాలను అభివృద్ధి వైపు కాకుండా ఓటు బ్యాంక్‌కు ఉయోగపడే పథకాలకు మళ్లించడం వల్ల అప్పుల్లో కూరుకుపోతున్నాం. దేశం యావత్తూ ఇదే పరిస్థితి ఉంది. సంక్షేమం పేరుతో చేస్తున్న విన్యాసాల కారణంగా పురోగమనం తగ్గింది. కనీసం రోడ్లు వేయలేని దురవస్థలు చూస్తున్నాం.తెలుగు రాష్ట్రాల్లోనూ పరిస్థితులు ఆందోళనకరంగానే ఉన్నాయి. పరిశ్రమల ఏర్పాటుకానీ, ఉపాధి కల్పన కానీ ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగాలేవు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం పెరగడం లేదు. మరోవైపు పరిశ్రమల పేరు చెప్పి, కార్పొరేట్లకు భూ సంతర్పణ కొనసాగుతోంది. గిట్టుబాటు ధరలు లేక రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రభుత్వ వైద్య రంగాన్ని కార్పొరేట్లకు అప్పచెప్పడానికి పాలకులు పరుగులు తీస్తున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే కుట్రలు ఆగలేదు. 2025లో జరిగిని తీరును చూస్తూ 2026లో ఏదో అద్భుతం జరుగుతుందని అనుకోవడానికి లేదు. నూతన సంవత్సరం 2026లోకి అడుగుపెట్టాం. గత కాలపు అనుభవాలు పాఠాలుగా మార్చుకోవడానికి, గుణపాఠాలు నేర్చుకుని ముందుకు అడుగు వేయడానికి ఇది సరైన సమయం! 2025వ సంవత్సరం మన ముందుంచిన కఠోర వాస్తవాలు నూతన సంవత్సరానికి స్పష్టమైన హెచ్చరికగా నిలుస్తున్నాయి. అసమానతలు ప్రమాదకర స్థాయికి చేరడం, నిరుద్యోగం తీవ్రమవ్వడం, కార్పొరేట్ దురాశలతో ప్రజల జీవనాధారాలు కుదేలవడం, పాలకుల రాజకీయాలు కార్పొరేట్ల లాభాల ఆశలతో జత కలవడం ఇవన్నీ గత ఏడాది సాధారణ ప్రజల జీవితాన్ని నేరుగా ప్రభావితం చేసిన అంశాలు. దేశ సంపదలో నలభై శాతం కేవలం ఒక్క శాతం మంది వద్ద కేంద్రీకృత మవ్వడం, మరోవైపు కోట్లాది మంది కూడు,గూడు,గుడ్డ,విద్య-వైద్యం వంటి మౌలిక అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొంది. ఈ సమస్యలను పరిష్కరించాల్సిన పాలకులు దానికి భిన్నంగా తమ పాలన సాగిస్తున్నారు. విద్య, ఉపాధి రంగాలు అత్యంత దయనీయ స్థితికి చేరాయి. ఇప్పటివరకు అంతో, ఇంతో విశ్వాసం పొందిన న్యాయ వ్యవస్థ గత కాలపు ఖ్యాతి మసకబారుతుండటం ఆందోళనకర పరిణామం. నూతన విద్యావిధానం పేరుతో మూతబడిన బడులు మళ్లీ తెరుచుకోవాలని, చరిత్ర, విజ్ఞానశాస్త్రాలను పెంపొందించాలని, విద్యారంగం శాస్త్రీయ భావనలతో కొత్త పుంతలు తొక్కాలని, వేయి ఆలోచనలు వికసించి భావి తరాల ప్రగతికి బాటలు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధికి గ్యారంటీ ఇచ్చే ఉద్యోగ, ఉపాధి రంగాలు కొత్త సంవత్సరంలోనైనా పూర్తిస్థాయిలో విరాజిల్లాలన్నది ప్రజల ఆకాంక్ష! గణాంకాల మాయాజాలం కాకుండా, తమ గౌరవాన్ని కాపాడే నిజమైన అభివృద్ధి జరగాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆర్థిక సంస్కరణలతో ఇప్పటికే అరకొరగా మారిన కార్మిక హక్కులను లేబర్‌కోడ్‌లతో పూర్తిగా దిగమింగడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఎపి రాజధాని అమరావతి నగర నిర్మాణం ఇంకా భూమి చుట్టే తిరుగోతంది. రెండేళ్లు కావస్తున్నా ఉన్న భూమితో సరిపెట్టుకోకుండా రియల్ వ్యాపారం వైపు చంద్రబాబు పరుగులు



తీస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాసం వంటివి జవాబులేని ప్రశ్నలుగానే మిగిలాయి. ఈ వైఫల్యాలను ప్రశ్నించి, ప్రజలకు న్యాయం కోసం గళమిప్పే శక్తుల గొంతు నొక్కడానికి ప్రభుత్వం బరితెగించడం చూస్తున్నాం. ఇకపోతే దేశంలో దళితులు, ఆదివాసులు, మహిళలు ఎదుర్కొంటున్న దాడులకు ముగింపు పలికి, సమానత్వం నిజంగా అమలుకావాలన్నది ప్రజల ఆకాంక్ష. జల్, జంగల్, జమీన్‌పై కార్పొరేట్ ఆక్రమణలు ఆగాలి. అటవీ భూముల రక్షణ, గిరిజనుల హక్కుల పరిరక్షణ జరగాలి. పట్టణాల్లో కాలుష్యం, కొండల విధ్వంసం, ప్రక తి వనరుల దోపిడీ వంటివి కేవలం పర్యావరణ సమస్యలు కావు. ఇవి జీవన, సామాజిక న్యాయ సమస్యలు. సామాన్యులను పట్టం కట్టే పర్యావరణ న్యాయంవైపు దేశం మళ్లాల్సింది. దేశ ఎన్నికల పక్రియ నూతన ఏడాదిలోనైనా నిజమైన, నిష్పక్షపాతపు ప్రజాస్వామ్యంగా మార్చాలి. దొంగ ఓట్లను, చోరబాటుదారుల ఓట్లను తొలగించాల్సిందే. అలాగే ఉచిత పథకాలను తగ్గించి, అభివృద్ధికి నిధులు వెచ్చించాలి. అదేపనిగా లెక్కుకు మించి పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డులను తొలగిం చాలి. కొత్త సంవత్సరం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ఆశావహ మలుపు తీసుకునేలా కార్యాక్రమాలను విస్తరించాలి. కేవలం పేదలకు మాత్రమే నేరుగా పథకాలు అందించాలి. దుబారా పథకాలను తగ్గించాలి. అప్పుడే దేశం బాబుపడగలదు.

---

# పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులు



## అమెరికాకు ఆధారాలు సమర్పించిన రష్యా

## ట్రంప్ చర్యలకు విఘాతంగా మారిన పరిస్థితులు

**మాస్కో,జనవరి2:** యుద్ధం ముగించేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇల్లే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది ఉద్రిక్తతలను మరింత పెంచేదిగా మారింది. ఉక్రెయిన్ దళాలు ఈ దాడికి పాల్పడ్డాయంటూ రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే. వీటిని పలు దేశాలు ఖండిస్తున్న నేపథ్యంలో.. దాడి నిజమేనని నిరూపించుకునే పనిలో పడింది రష్యా. ఇందులోభాగంగా దాడికి సంబంధించి లభ్యమైన కొన్ని ఆధారాలను అమెరికాకు అందజేసింది. ఈ మేరకు ఆ దేశ రక్షణ మంత్రిత్వశాఖ ఓ వీడియో విడుదల చేసింది. రష్యా సైనిక నిఘా సంస్థ అధిపతి అడ్మిరల్ ఇగోర్ కోస్ట్యుకోవ్ మాస్కోలోని యూఎస్ మిలిటరీ అటాచ్ అధికారులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా కోస్ట్యుకోవ్ మాట్లాడుతూ.. దాడికి ఉపయోగించిన మానవరహిత విమానం శకలాలను తాము కనుగొన్నట్లు తెలిపారు. తమ దళాలు కూల్చివేసిన అనేక డ్రోన్లలోని నేవిగేషన్ వ్యవస్థలు చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. వీటిని తమ ప్రత్యేక నిపుణులతో పరిక్షించగా.. డ్రోన్ల దాడి లక్ష్యం నోవ్‌గొరొడ్ ప్రాంతం లోని పుతిన్ నివాసమేనని నిర్ధరణ అయ్యిందన్నారు. ఈ సందర్భంగా ఆ వివరాలన్నింటినీ కోస్ట్యుకోవ్ అమెరికాకు అప్పగించారు. ఇక, ఉక్రెయిన్ ఈ దాడి చేసిందంటూ రష్యా చేస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. నాటో దేశాలు కూడా మాస్కోకు మద్దతివ్వలేదు. మరోవైపు కీవ్ దాడికి యత్నించినట్లు ఎలాంటి ఆధారాలు లేవని యూఎస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కూడా వెల్లడించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో దాడి ఆధారాలను రష్యా అమెరికాకు ఇవ్వడం గమనార్హం. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధం ముగించడానికి చర్యలు తీసుకుంటున్న తరుణంలో ఈ దాడితో అమెరికాకు కూడా మింగుడుపడడం లేదు. ఇది ట్రంప్ తీసుకున్న చర్యలకు విఘాతంగా మారనుంది.

# ఇవిఎంలపై దుమారం వేళ కర్నాటకలో ఊహించని షాక్



## ఇవిఎంల పనితీరుపై జనం సంతృప్తి వ్యక్తం

## రాహుల్ తరచూ విమర్శలపై బిజెపి ఫైర్


**బెంగళూరు,జనవరి2:** ఇవిఎంలపై దుమారం రేపుతున్న కాంగ్రెస్‌కు అశనిపాతం లాంటి అనుభవంఎదురయ్యింది. అది కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక నుంచే రావడం విశేషం. ఎన్నికల పక్రియలో విశ్వసనీయత, ఈవీఎంల పనితీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరచూ విమర్శలు వ్యక్తం చేస్తోన్న వేళ.. కర్ణాటకలో చేపట్టిన ఓ ప్రభుత్వ సర్వే ఫలితాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ సర్వేలో రాష్ట్రంలోని మెజార్టీ ప్రజలు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ లను విశ్వసిస్తున్నట్లు తేలింది. దీంతో రాహుల్ గాంధీపై భాజపా విమర్శలు గుప్పించింది. ఇవిఎంలను తప్పు పట్టడం ద్వారా రాహుల్ రాజకీయం బయటపడిందని విమర్శలకు పదను పెట్టింది. 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికలపై కర్ణాటక ప్రభుత్వ ఏజెన్సీ కేఎంఈఏ కర్ణాటక మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ అథారిటీ గతేడాది ఆగస్టులో సర్వే నిర్వహించింది. ఆ రిపోర్ట్‌ను తాజాగా విడుదల చేసింది. దీని ప్రకారం..ఈవీఎంలు విశ్వసించదగినవేనని 83.61శాతం మంది వెల్లడించినట్లు తేలింది. ఇక, ఈ యంత్రాలు కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని 69.39 శాతం మంది అంగీకరించినట్లు నివేదిక తెలిపింది. దేశవ్యాప్తంగా ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగాయని 91.31 శాతం విశ్వసించినట్లు సర్వే పేర్కొంది. ఈ సర్వేలో 102 అసెంబ్లీ నియోజవర్గాలకు చెందిన దాదాపు 5,100 మంది పాల్గొన్నారు. బెంగళూరు, బెళగావి, కలబురగి, మైసూరు డివిజన్లలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలను సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. ఈ సర్వే ఫలితాలపై కర్ణాటక ప్రతిపక్ష నేత, భాజపా నాయకుడు ఆర్.అశోక్ స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఈవీఎంలు నమ్మదగినవి కావని గత కొన్నేళ్లుగా రాహుల్ గాంధీ ఒకే పాట పాడుతున్నారు. మన సంస్థలను ఆయన విశ్వసించడం లేదు. కానీ, ఆయన మాట తప్పని కర్ణాటక రుజువు చేసింది. ఎన్నికలను, ఈవీఎంలను, మన ప్రజాస్వామ్య పక్రియను ప్రజలు నమ్ముతున్నారు. ఈ సర్వే కాంగ్రెస్‌కు చెంపపెట్టు. ప్రజాభిప్రాయం ఎలా ఉందో తెలిసినా.. సిద్ధరామయ్య ప్రభుత్వం మాత్రం స్థానిక ఎన్నికలను బ్యాలెట్ విధానంలో నిర్వహిస్తామని ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు.

# శబరిమల బంగారం చోరీ వ్యవహారం

## దొరికింది తక్కువే అన్న అనుమానంలో సిట్


## మరింత లోతుగా దర్యాప్తునకు రంగం సిద్ధం

**తిరువనంతపురం,జనవరి2:** శబరిమల ఆలయ పునరుద్ధరణ పనుల్లో చోరీకి గురైన బంగారంలో ఇప్పటివరకు దొరికినదానికంటే ఇంకా ఎక్కువే పోయి ఉంటుందని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అనుమానిస్తోంది. ఇప్పటి వరకుఎ రికవరీ జరిగిన సొత్తు విలును అంచనా వేస్తున్నారు. ఇంకా ఎక్కడెక్కడ ఉందా అని ఆరా తీస్తున్నారు. ముగ్గురు నిందితుల్ని తమ కస్టడీకి అప్పగించాల్సిందిగా కోరుతూ కొల్లం విజిలెన్స్ కోర్టుకు



సమర్పించిన దరఖాస్తులో సిట్ ఈ అనుమానం వ్యక్తం చేసింది. 2019లో బంగారం పూత పూసిన రాగి రేకులను ఎలక్ట్రో ప్లేటింగ్ కోసం స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు అప్పగించారని సిట్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఆ ప్లేట్ల మొత్తం బరువు 42.100 కేజీలు కాగా ఎలక్ట్రోప్లేట్రింగ్ పక్రియ పూర్‌ఖైన తర్వాత మిగిలిన బంగారాన్ని నిందితులు మింగేశారని అభియోగం. ద్వారపాలక విగ్రహాల నుంచి, వాటికి సమీపంలోని రెండు స్తంభాల నుంచి బంగారం పూసిన రేకుల్ని తొలగించారని, గర్భగుడి ద్వారం నుంచి ఇలాంటి ఏడు రేకులు తొలగించి వాటికి బంగారు పూత తిరిగి పూశారని సిట్ కోర్టుకు తెలిపింది. గర్భగుడి నుంచి తొలగించిన ప్లేట్లలో రెండింటిపై విష్ణుమూర్తి దశావతారాలు చెక్కి ఉన్నాయని వివరించింది. ఎలక్ట్రోప్లేట్రింగ్ అనంతరం ఉన్నికృష్ణన్ పొట్టి తనకు 474.90 గ్రాముల బంగారం ఇచ్చాడని గోవర్ధన్ అనే మరో నిందితుడు తెలియజేసి ఆమేరకు సిట్‌కు బంగారం అప్పగించాడు. ద్వారపాలక విగ్రహాలపై ఉన్న బంగారు పూసిన రాగి ప్లేట్లపై వాస్తవానికి ఇంకా ఎక్కువ పరిమాణంలో బంగారం ఉందని సిట్ వెల్లడించింది. ఈ కేసులో బంగారాన్ని దొంగిలించిన వ్యక్తి, కొన్న వ్యక్తి కూడా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని ఎలా కలవగలిగారని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రశ్నించారు. ఈ కేసు దర్యాప్తు కేరళ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతోందని, కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నట్లు తన కార్యాలయ జోక్యమేమీ లేదని స్పష్టంచేశారు. సిట్ దర్యాప్తుపై ఇంతవరకు ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు.

# ఆల్‌టైమ్ గరిష్ఠా‘నికి నిఫ్టీ.. 500 పాయింట్లకు పైగా లాభపడ్డ సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ భారీ లాభాలతో ముగిశాయి. ఇంటర్నేషనల్ మార్కెట్స్ నుంచి మిక్స్‌డ్ ట్రెండ్ సంకేతాలు కనిపిస్తున్నా.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ లాంటి దిగ్గజ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు దన్నుగా నిలిచింది. ఎఫ్ఎంసీజీ మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది.

ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ ఆల్‌టైమ్ గరిష్ఠా‘లను తాకింది. సెన్సెక్స్ ఉదయం 85,259.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 85,188.60) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 85,812.27 వద్ద గరిష్ఠా‘న్ని తాకింది. చివరికి 573.41 పాయింట్ల లాభంతో 85,762.01 వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 26,340 వద్ద గరిష్ఠా‘న్ని తాకి, చివరికి 182 పాయింట్ల లాభంతో 26,328 వద్ద స్థిరపడింది.

డాలర్‌తో రూపాయి మారకం విలువ మళ్లీ 90 మార్కు దాటి 90.20కి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, ట్రెంట్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 60.82 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 4,387 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# పది నిమిషాల్లో డెలివరీ వెనకున్న రహస్యం ఇదీ

## : జొమాటో సీఈవో



భద్రతా సమస్యలపై గిగ్ వర్కర్లు చేపట్టిన సమ్మెతో అల్ట్రా ఫాస్ట్ డెలివరీలపై మరోసారి చర్చ ఊపందుకుంది. కొత్త సంవత్సరం రోజున వీరి సమ్మె జొమాటో, బ్లింకిట్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో డెలివరీ సేవలపై పెద్దగా ప్రభావం చూపించనప్పటికీ.. పది నిమిషాల్లో డెలివరీ మోడల్ వల్ల రైడర్లు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్న ప్రశ్నలు సోషల్ మీడియాలో ఆసక్తిని రేకెత్తించాయి. ఈ నేపథ్యంలో దీనిపై జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ స్పందించారు. పది నిమిషాల్లో డెలివరీ విధానంపై వివరణ ఇచ్చారు. ఈ డెలివరీ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని నెటిజన్లకు అర్థమయ్యేలా వివరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వరుస పోస్టులు పెట్టారు.డెలివరీ వేగం మౌలిక సదుపాయాలపై ఆధారపడి ఉంటుందని, రైడర్లపై ఒత్తిడి ద్వారా కాదని గోయల్ వివరించారు. ‘మీ ఇళ్ల చుట్టూ పెరుగుతున్న దుకాణాల వల్లే మా 10 నిమిషాల డెలివరీ సేవలు సాధ్యమవుతున్నాయి. డెలివరీ పార్ట్‌నర్స్ వేగంగా డ్రైవ్ చేయడం వల్ల ఇది సాధ్యం కాదు. అసలు డెలివరీ కోసం కస్టమర్‌కు మేం చేసిన టైమర్ ప్రామిస్ రైడర్‌కు యాప్‌లో కనిపించదు. బ్లింకిట్‌లో మాకు వచ్చిన ఆర్డర్‌ను ప్యాక్ చేయడానికి 2.5 నిమిషాల సమయం పడుతుంది. డెలివరీ సగటున 2 కిలోమీటర్ల పరిధిలోనే ఉంటుంది. గంటకు 15 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించినా 8 నిమిషాల్లో లొకేషన్‌కు రీచ్ అయిపోవచ్చు’ అని తెలిపారు.అంతేకాదు, డెలివరీలు ఆలస్యమైతే తమ ఏజెంట్లకు ఎలాంటి జరిమానాలూ విధించమని, అలాగే సమయానికి డెలివరీ చేసినందుకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏమీ ఉండవని స్పష్టం చేశారు. దీనివల్ల వారిపై ఎలాంటి ఒత్తిడి ఉండదని పేర్కొన్నారు. తమ సంస్థలో డెలివరీ పార్ట్‌నర్లకు భద్రత కల్పిస్తున్నామని, ప్రతి ఒక్కరికీ వైద్య, జీవిత బీమా అందిస్తున్నామని ఈ సందర్భంగా దీపిందర్ గోయల్ వెల్లడించారు. గిగ్ వర్కర్ల సమ్మె మధ్యే న్యూఇయర్ రోజు జొమాటో, బ్లింకిట్ కలిసి రికార్డు స్థాయిలో 75 లక్షల ఆర్డర్లను డెలివరీ చేసినట్లు తెలిపారు.


# కివీస్ తో సిరీస్ లో విరాట్ కు అరుదైన అవకాశం కొత్త చరిత్ర



టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి అరుదైన అవకాశం. 2026 కోహ్లీ కెరీర్ లో కొత్త చరిత్ర లిఖించనుంది. 2025 సంవత్సరం కోహ్లీకి ఒక చిరస్మరణీయమైనది. ఐపీఎల్ సీజన్18లో అతను అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్ కప్ ను ముద్దాడాలనే ఆర్సీబీ ఏళ్ల కల.. 2025లో నెరవేరింది. ఇక.. 2026 లో కోహ్లీని కొత్త రికార్డులు ఊరిస్తున్నాయి. ఫ్యాన్స్ లో సైతం అంచనాలు పెరిగిపోతున్నాయి. దీంతో.. కోహ్లీ తిరుగులేని రికార్డుల వైపు దూసుకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు.

విరాట్ భారత్ తరఫున వన్డేలలో అత్యధిక పరుగులతో సీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో బ్యాటర్లలో రెండవ స్థానంలో నిలిచాడు. ఒకే అంతర్జాతీయ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీల రికార్డును బద్దలు కొట్టడం వంటి ఘనతలు కూడా 2025 ఏడాదిలో సాధించాడు. విరాట్ కోహ్లీ ఐపీఎల్‌లో మరో 339 పరుగులు చేస్తే.. ఈ లీగ్‌లో 9,000 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రికార్డ్ క్రియేట్ చేస్తాడు. ప్రస్తుతం విరాట్ ఐపీఎల్ లో 259 ఇన్నింగ్స్‌ల్లో 8,681 పరుగులు చేసి.. టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. అతడి తర్వాత రోహిత్ శర్మ 267 ఇన్నింగ్స్‌ల్లో 7,046 రన్స్‌తో రెండో స్థానంలో ఉన్నాడు. అదే విధంగా కోహ్లీ వన్డేల్లో మరో 443 పరుగులు చేస్తే 15,000 మైలురాయి చేరుకుంటాడు. ప్రస్తుతం 296 ఇన్నింగ్స్‌ల్లో 14,557 పరుగులు చేశాడు. ఈ జాబితాలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ టాప్ ప్లేస్ లో ఉన్నారు.సచిన్ 452 ఇన్నింగ్స్‌ల్లో 18,426 పరుగులు చేశాడు. ఇప్పటివరకు సచిన్ ఒక్కరే వన్డేల్లో 15,000కు పైగా పరుగులు చేశారు. న్యూజిలాండ్, టీమిండియా మధ్య జనవరి 11న తొలి వన్డే ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఓ రికార్డ్ సృష్టించే ఛాన్స్ ఉంది. విరాట్ అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 623 ఇన్నింగ్స్‌ల్లో 27,975 పరుగులు చేశాడు. మరో 42 పరుగులు చేస్తే.. శ్రీలంక మాజీ క్రికెటర్ కుమార సంగక్కరను (28,016 పరుగులు) అధిగమిస్తాడు. అప్పుడు కోహ్లీ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డ్ సృష్టిస్తాడు.తొలి స్థానంలో సచిన్ టెండుల్కర్ 34,357 పరుగులతో టాప్ లో ఉన్నారు. 2027 ప్రపంచ కప్ లో విరాట్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. కోహ్లీ లక్ష్యం 2027 ప్రపంచ కప్ అవ్వాలని ఆశిస్తున్నారు. అయితే, 2027 వన్డే ప్రపంచ కప్ ఆడే జట్టులో స్థానం నిలబెట్టుకునేందుకు అతను కాలంతో పోటీ పడాల్సి వస్తోంది. దీంతో.. 2026 లో కోహ్లీ ఆడే మ్యాచ్ లు.. సాధించే రికార్డుల కోసం ఫ్యాన్స్ వేచి చూస్తున్నారు.

# పాకిస్తాన్ క్రికెట్ తో పెట్టుకోవడం నా బుద్ధి తక్కువ





పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ లో వరుస అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటోన్నాయి. మొన్నటికి మొన్న జట్టు టెస్ట్ ఫార్మట్ హెడ్ కోచ్ గా వ్యవహరిస్తోన్న మాజీ ఆల్ రౌండర్ అజర్ మహమూద్ పై వేటు పడింది. కాంట్రాక్ట్ గడువు ముగియక ముందే అతనికి ఉద్వాసన పలికింది బోర్డ్ మేనేజ్మెంట్. మూడు నెలలు ముందుగానే తప్పించింది. 2026 మార్చి వరకు టెస్ట్ మ్యాచ్ లు లేకపోవడం వల్ల ఈ నిరయం తీసుకున్నట్లు పాకిస్తాన్ మీడియా చెబుతున్నప్పటికీ- ఛైర్మన్ నక్వీతో భేదాభిప్రాయాలే దీనికి కారణమని తేలింది.అంతకుముందు పాకిస్తాన్ టెస్ట్ ఫార్మట్ హెడ్ కోచ్ గా ఆస్ట్రేలియా మాజీ పేసర్ జేసన్ గిలెస్పీ వ్యవహరించిన విషయం తెలిసిందే. ఆకస్మికంగా హెడ్ కోచ్ పదవికి రాజీనామా చేసిన చేయడానికి గల కారణాలను తాజాగా వెల్లడించారు. తాను అర్థాంతరంగా వైదొలగడానికి జట్టు పేలవమైన ప్రదర్శన ఎంత మాత్రం కాదని వివరణ ఇచ్చాడు. పీసీబీ వైఖరి, దాని అంతర్గత వ్యవహారాలే తన రాజీనామాకు దారితీశాయని గిలెస్పీ స్పష్టం చేశాడు.తన అధికారిక ఎక్స్ అకౌంట్ లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశాడు. నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాడు. పీసీబీ తీసుకున్న కొన్ని నిరయాలు పేర్కొన్నాడు.

# ప్రేయసితో రొమాంటిక్ ఫొటోలు షేర్ చేసిన హార్దిక్ పాండ్యా..



స్టార్ క్రికెటర్, టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచారు. భార్య నటాషాతో విడాకుల అనంతరం హార్దిక్ మళ్లీ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా తెగ ప్రచారం జరుగుతోంది మోడల్, నటి మహియెకా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు బీటౌన్‌లో టాక్ నడుస్తోంది.ఈ రూమర్స్ వేళ ఇటీవలే వీరిద్దరూ సన్నిహితంగా ఉన్న ఫొటోలను కూడా తరచూ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు తాజాగా న్యూఇయర్ సందర్భంగా హార్దిక్.. తన ప్రేయసితో ఉన్న కొన్ని రొమాంటిక్ ఫొటోలను షేర్ చేశారు. ఇద్దరూ మెరూన్ కలర్ దుస్తుల్లో ఫొటోలకు ఫోజులిచ్చారు. వీటితోపాటూ మరికొన్ని ఫొటోలను కూడా స్టార్ క్రికెటర్ అభిమానులతో షేర్ చేసుకున్నారు. ఈ ఫొటోలకు ఎలాంటి క్యాప్షన్ జోడించలేదు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు ‘బెస్ట్ జోడీ’ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.నటాషాతో విడాకులు ప్రకటించిన అనంతరం పాండ్య బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో కొన్నిరోజులు డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇది కూడా కొన్నిరోజులకే బ్రేకప్ అవ్వగా.. తాజాగా మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరలవుతున్నాయి. అందుకు అనుగుణంగానే వీరిద్దరూ అనేకసార్లు కలిసి కెమెరాకు చిక్కారు కూడా. ఇక ఇద్దరూ సన్నిహితంగా ఉన్న ఫొటోలను కూడా తమ ఇన్‌స్టా ఖాతాల్లో షేర్ చేస్తూ తమ బంధం గురించి బయటపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# సిడ్నీ టెస్టు తర్వాత.. ఉస్మాన్ ఖవాజా రిటైర్మెంట్



ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో సిడ్నీలో జరగనున్న టెస్టు మ్యాచ్ అతనికి చివరిది కానున్నది. ఆ మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ కానున్నట్లు అతను పేర్కొన్నాడు. 2011లో ఆసీస్ టీమ్‌లోకి వచ్చాడు ఖవాజా. తన తొలి అంతర్జాతీయ మ్యాచ్‌ను సిడ్నీలోనే ఆడాడు. ఆదివారం ప్రారంభం అయ్యే సిడ్నీ టెస్టులో ఒకవేళ తుది జట్టుకు ఖవాజా ఎంపిక అయితే, అప్పుడు అతనికి అది చివరి మ్యాచ్ అవుతుంది. ఆస్ట్రేలియా జట్టు తరపు ఆడిన తొలి ముస్లిం ప్లేయర్ ఖవాజానే. గత 15 ఏళ్ల కెరీర్‌లో ఖవాజా వర?వివక్ష ఎదుర్కొన్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా తరపున ఇప్పటి వరకు 87 టెస్టులు ఆడాడు.ఉస్మాన్ ఖవాజా పుట్టింది పాకిస్థాన్‌లో. కానీ చిన్నతనంలోనే ఆస్ట్రేలియాకు వలసవెళ్లారు. పాకిస్థాన్‌కు చెందిన ముస్లింగా గర్వపడుతున్నట్లు అతను చెప్పాడు. ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు తరపున ఆడేది అనుమానమే అని చెప్పారని, కానీ తాను ఆ జట్టుకు ఆడి చూపించినట్లు తెలిపాడు. చిన్నతనంలోనే ఇస్లామాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు వెళ్లాడు.

# ఫిబ్రవరి 1న వార్షిక బడ్జెట్..



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2026-27)గాను ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. ప్రతియేటా కేంద్ర ఆర్థిక మంత్రి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పిస్తారన్న విషయం తెలిసిందే. 2017 నుంచి ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టే సంప్రదాయం కొనసాగుతోంది.

ఈ సారి కూడా అదే తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. అదే సమయంలో బడ్జెట్ సమావేశాలకు సంబంధించిన తేదీలు కూడా ఇంకా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే, ఈ సారి బడ్జెట్‌లో మధ్యతరగతి, రైతులు, యువత, మహిళలు, వ్యవసాయం, తయారీ రంగాలు, ఉపాధి సృష్టి వంటి అంశాలపై దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు.

# రోహిత్-కోహ్లీకి ఎసరుపెడుతున్న ఆ ఇద్దరు 2026లో అసలైన ముప్పు

భారత క్రికెట్ లో దశాబ్దకాలంగా తమ అత్యుత్తమ ఆటతీరుతో దిగ్గజాలుగా ఎదిగిన ఇద్దరు స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ. కొన్నేళ్లుగా వీళ్ల లేకుండా టీమ్ ఇండియా మ్యాచ్ లు ఎలా ఉంటాయో కూడా ఊహించలేని పరిస్థితి. అంతగా ఫ్యాన్స్ ను సంపాదించుకున్న ఈ జోడీకి గతేడాది మాత్రం కష్టకాలం ఎదురైంది. టెస్టులు, టీ20లకు గుడ్ బై చెప్పేసి వన్డేల్లో కొనసాగాలని భావించిన వీరిద్దరికీ వరుస షాక్ లు ఎదురయ్యాయి. ఓ దశలో దేశవాళీ క్రికెట్ ఆడితేనే జట్టులో స్థానం ఉంటుందని బీసీసీఐ తేల్చిచెప్పేసింది. ఈ నేపథ్యంలో ఓవైపు దేశవాళీ టోర్నీలు ఆడుతూనే మరోవైపు వన్డేల్లో రాణించి విమర్శలకు చెక్ పెట్టారు. అయితే గతేడాది ఓ ఎత్తు. ఇప్పుడు రాబోయే సంవత్సరం మరో ఎత్తు. 2026లో టీమిండియా కీలక టోర్నీలు ఆడాల్సి ఉంది. మరోవైపు యువ క్రికెటర్లు తమ అసాధారణ ఆటతీరుతో జాతీయ జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ పాత ఫామ్ కొనసాగించి వన్డే టీమ్ లో స్థానం కోసం ఎప్పటికప్పుడు పోటీ పడాల్సిందే. లేకపోతే ఏ క్షణమైనా వేటు తప్పదన్న సంకేతాల్ని బీసీసీఐ నేరుగానే ఇచ్చేస్తోంది.ఇలాంటి సమయంలో అసలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాలకు ఎసరు పెట్టబోతున్న కీలక ఆటగాళ్లను చూస్తే చాలా మందే కనిపిస్తున్నారు. అయితే వీరిలో ఓ ఇద్దరు మాత్రం కచ్చితంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్థానాల్ని భర్తీ చేసే దిశగా దూసుకొస్తున్నారు. ఇందులో ఇప్పటికే వన్డే జట్టులో ఆడుతున్న యశస్వీ జైశ్వాల్ అయితే మరొకరు తాజాగా చోటు సంపాదించిన దేవదత్ పడిక్కల్. వీరిద్దరూ ఇప్పటికే తమ అసాధారణ ఆటతీరుతో సెలెక్టర్లను ఆకట్టుకుంటున్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో, కెరీర్‌లు తరచుగా ఒకే ఇన్నింగ్స్‌తో రూపుదిద్దుకుంటాయి లేదా ముగుస్తాయనే నానుడి ఉంది. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో దేవదత్ పడిక్కల్ తన అదుతేమైన పరుగులతో ఇప్పటికే సెలెక్టర్ల తలుపు తడుతున్నాడు. మరోవైపు యశస్వి జైస్వాల్ వన్డేల్లో కూడా తాను ఓపెనర్‌గా ఆడటానికి సిద్ధంగా ఉన్నానని ఇప్పటికే నిరూపించుకున్నాడు.





# ఆది సాయి కుమార్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్.. వారం రోజుల్లోనే 16 కోట్లు కొల్లగొట్టిన 'శంబాల'

టాలీవుడ్ యువ నటుడు ఆది సాయి కుమార్ ప్రధాన పాత్రలో నటించిన మిస్టరీ హారర్ థ్రిల్లర్ 'శంబాల' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలైన ఈ చిత్రం మొదటిరోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతూ వారం రోజుల్లోనే రూ. 16 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. దీంతో ఆది సాయి కుమార్ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ హిట్ అని ట్రేడ్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.యుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విభిన్నమైన కథాంశం మరియు ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. క్రిస్మస్ సెలవుల అనంతరం కూడా థియేటర్ల వద్ద సందడి తగ్గకపోవడం విశేషం. ఇప్పటికే పలు ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసిన ఈ సినిమా, రెండో వారంలోనూ మరిన్ని వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా విజయం పట్ల చిత్ర బృందం హర్షం వ్యక్తం చేస్తోంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఇది 1980ల నాటి కథ. శంబాల అనే ఊర్లో ఓ ఉల్క పడుతుంది. ఆ ఉల్క పడిన నాటినుంచి ఆ ఊరిలో




అన్నీ అపశకునాలు కనిపిస్తుంటాయి. దాంతో శాస్త్రాలను, దేవుళ్లనీ, దెయ్యాలనీ అమితంగా నమ్మే ఆ ఊరి జనం ఆ ఉల్కని 'బండ భూతం' అని పిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆ ఉల్కని స్టడీ చేసుందుకు సైంటిస్ట్ విక్రమ్(ఆది సాయికుమార్) ఆ ఊళ్లోకి అడుగుపెడతాడు. అతను సైన్స్‌ని మాత్రమే నమ్ముతాడు. ఊరిజనాల నమ్మకాలన్నీ మూఢ నమ్మకాలని అతని ఉద్దేశ్యం. ఆ ఉల్క పడిన నాటి నుంచి ఆ ఊరివాడైన రాములు(రవివర్మ) చిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. ఓ ఆవుకు పాలు పిండబోతే, పాలకు బదలు రక్తం కారుతుంటుంది. ఆ ఆవుని చంపితే కానీ ఈ ఊరికి పట్టిన అరిష్టం పోదని ఊరి జనాలు నిర?యించుకొని ఆ ఆవును చంపబోతుంటే విక్రమ్ అడ్డుకొని ఆ ఆవుని తనతోపాటు తీసుకెళ్తాడు. ఇక రాములు రోజురోజుకీ రాక్షసుడిలా మారుతుంటాడు. అడ్డొచ్చినవాళ్లందర్నీ చంపుకుంటూ పోతుంటాడు. ఓ దశలో విక్రమ్ మీదకు కూడా ఎగబడతాడు. తాడికి తెగబడతాడు. అసలు ఆ ఊళ్లో ఏం జరుగుతుంది ఆ ఉల్క వెనుక ఉన్న కథేంటి ఆ ఊళ్లో అలాంటి భయానకమైన సంఘటనలు జరగడానికి కారణమెవరు సైన్స్‌ని మాత్రమే నమ్మే విక్రమ్ దేవుడ్ని మొక్కాడా లేదా ఈ ప్రశ్నలన్నిమటికీ సమాధానమే మిగతా కథ.

## సంక్రాంతి బరిలో మాస్ మహారాజా.. హుషారెత్తిస్తున్న 'వామ్మో.. వాయ్యో..' సాంగ్




మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. క్లాస్ చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మేకర్స్ తాజాగా ఈ సినిమాలోని 'వామ్మో.. వాయ్యో..' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియా తనదైన మాస్ బీట్స్‌తో స్వరపరిచిన ఈ పాటకు దేవ్ పవార్ సాహిత్యం అందించగా, స్వాతిరెడ్డి తన గాత్రంతో పాటకు మరింత హుషారుని తీసుకువచ్చారు. రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రం కిషోర్ తిరుమల మార్కు ఎమోషన్స్‌తో పాటు, రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా సాగే పక్కా కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది.

## బాక్సాఫీస్ వద్ద 'ధురంధర్' సునామీ.. లడఖ్‌లో పన్ను మినహాయింపు





బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే ఈ చిత్రం రూ.1000 కోట్ల వసూళ్లను రాబట్టగా.. ఇంకా బాక్సాఫీస్ వద్ద దూసుకెళుతుంది. అయితే ఈ నేపథ్యంలోనే ఈ చిత్రానికి లడఖ్ కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వం పన్ను మినహాయింపును ప్రకటించింది.లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా ఈ మేరకు కీలక నిర?యం తీసుకున్నారు. ఈ సినిమా షూటింగ్ అధిక భాగం లడఖ్‌లోని లొకేషన్లలో జరగడం వల్ల, అక్కడ పర్యాటక రంగం మరింత పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే లడఖ్‌ను అంతర్జాతీయ సినిమా షూటింగ్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఈ వెసులుబాటు కల్పించారు. చిత్రంలోని బలమైన దేశభక్తి ఇతివృత్తం కూడా ఈ పన్ను మినహాయింపుకు ప్రధాన కారణంగా నిలిచింది.'ఉరి' ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్ 5, 2025న విడుదలై బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. కేవలం కొద్ది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.1100 కోట్ల మైలురాయిని దాటి 2025లో అతిపెద్ద హిట్‌గా అవతరించింది. రణ్‌వీర్ సింగ్‌తో పాటు ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా, సంజయ్ దత్ మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు ఈ స్పై థ్రిల్లర్‌లో నటించారు. భారతీయ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద నెట్‌వర్క్‌లను ఎలా ఛేదించారనే ఉత్కంఠభరితమైన రూపొందింది.

## దళపతి క్రేజ్.. అడ్వాన్స్ బుకింగ్స్‌లో 'జన నాయగన్' రికార్డులు



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తన సినీ ప్రస్థానానికి వీడ్కోలు పలుకుతూ నటిస్తున్న చివరి చిత్రం 'జన నాయగన్'. ఈ సినిమా ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ కోసం అభిమానులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతి కానుకగా జనవరి 9, 2026న ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ ఓవర్సీస్ మార్కెట్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ సునామీ సృష్టిస్తున్నాయి. కేవలం విదేశీ బుకింగ్స్ ద్వారానే ఈ చిత్రం ఇప్పటివరకు రూ.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. ఇది విజయ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనింగ్‌గా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.గత కొంతకాలంగా ఈ సినిమా నందమూరి బాలకృష? సూపర్ హిట్ చిత్రం 'భగవంత్ కేసరి'కి రీమేక్ అనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ విషయంపై స్పందించిన దర్శకుడు హెచ్.వినోద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఈ వార్తలను ధ్రువీకరించను.. అలాగని కొట్టిపారేయను. ఇది కేవలం ఒక రీమేకా లేదా ఏదైనా చిత్రం నుంచి స్పూర్తి పొందిందా అనేది పక్కన పెట్టండి. ఇది పక్కా 'దళపతి' మూవీ. ప్రేక్షకులు ఆందోళన చెందకుండా థియేటర్లకు వచ్చి సినిమాను ఆస్వాదించండి" అని ఆయన పేర్కొన్నారు.ఈ సినిమా చుట్టూ ఉన్న సస్పెన్స్‌కు తెరదించుతూ చిత్ర బృందం రేపు (జనవరి 3) అధికారిక ట్రైలర్‌ను విడుదల చేయబోతోంది. ఈ ట్రైలర్ ద్వారా కథపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

### 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ డేట్ ఫిక్స్.. విడుదల ఎప్పుడంటే




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12, 2026న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.


## 'సైక్ సిద్ధార్థ' తో నందు హిట్ కొట్టేశాడా మూవీ ఎలా ఉందంటే

నటుడు నందు గురించి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, పెళ్లి చూపులు, జయ జయ జానకి నాయకా వంటి సినిమాల్లో సపోర్టింగ్ క్యారెక్టర్స్ తో గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే సోలో హీరోగా పేరు తెచ్చుకోడానికి చాలాకాలంగా కష్టపడుతున్నారు. రీసెంట్ గానే సవారీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన స్థాయిలో అలరించలేకపోయింది. నటుడిగా మంచి పేరున్నా కానీ స్టోరీ సెలక్షన్ లోనే తేడా కొడుతుందనే కామెంట్స్ కూడా వచ్చాయి.ప్రస్తుతం నందు హీరోగా నటించిన మూవీ 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్ హీరోయిన్ గా నటించారు. ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక తదితరులు ఇతర పాత్రలు పోషించారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు హీరో నందు కూడా ఈ మూవీని ప్రొడ్యూస్ చేయడం గమనార్హం. ఈ చిత్రం నూతన సంవత్సరం కానుకగా ఈరోజు ( జనవరి 1, 2026 ) ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా ఎలా ఉంది నందు హిట్ కొట్టాడా ?తెలుసుకుందాం...సిద్ధార్థ(నందు)కి ఓ రోజు పబ్‌లో త్రిష(ప్రియాంక రెబెకా శ్రీనివాస్)తో ప్రేమలో పడతాడు. ఆమె కోసం ఏకంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీని పెట్టాలనుకుంటాడు. అందుకోసం మన్సూర్(సుఖేష్ రెడ్డి)తో చేతులు కలుపుతాడు. తన వద్ద ఉన్నదంతా




పెడతాడు. కొన్ని రోజులకు సుఖేష్ రెడ్డి, త్రిష మోసం చేసి వాళ్లిద్దరు కమిట్ అయి, సిద్ధార్థకి హ్యాండిస్తారు. దాంతో సిద్ధార్థ. డబ్బులు లేక పాత బస్తీలో చిన్న రూమ్‌లోకి మారిపోయి తాగుడికి బానిస అవుతాడు. మరోవైపు శ్రావ్య(యామినీ భాస్కర్) మేన బావని పెళ్లి చేసుకుంటుంది. అతను రోజూ చిత్ర హింసలు పెడుతుంటాడు. భర్త హింస భరించలేక కొడుకుని తీసుకుని బస్తీలో సిద్ధార్థ ఉండే ఇంట్లో కింది పోర్షన్‌లో అద్దెకు దిగుతుంది. తను క్లాసికల్ డాన్సర్. భర్త విషయంలో మోసపోయిన శ్రావ్య, ప్రియురాలి విషయంలో మోసపోయిన సిద్ధార్థ ఎలా కలిశారు చివరికి ఏం జరిగిందనేది సినిమా.ఇటీవల కాలంలో అమ్మాయిల చేత అబ్బాయిలు మోసపోవడం అనే కాన్సెప్ట్ తో చాలా సినిమాలు వచ్చాయి. నేటి ట్రెండ్‌ని, సిటీ కల్చర్‌ని బోల్డ్ గా ఆవిష్కరిస్తూ అడపాదడపా మూవీస్ వస్తూ అలరిస్తున్నారు. జెంజీ ట్రెండ్‌కు తగ్గట్టు ఈ మూవీని రూపొందించారు. ఓ అమ్మాయిని చేతిలో మోసపోయిన వ్యక్తిని.. మరో అమ్మాయి ఎలా మార్చింది. అనే విషయాన్ని బోల్డ్ గా చూపించాడు దర్శకుడు. నందు పాత్ర క్రేజీగా ఉంటుంది. ప్రియురాలితో పలు సీన్లని బోల్డ్ గా చూపించారు. అలాగే ఫ్రెండ్స్ మధ్య గొడవలు కూడా బాగా చూపించారు. ఫస్టాఫ్ అంతా ఓ గోల లాగా రన్ అయినా.. సెకండాఫ్‌ని కాస్త నెమ్మదిగా నడిపించారు. క్లైమాక్స్ ని కాస్త ఎమోషనల్ గా ముగించారు. బోల్డ్ సీన్లని పెట్టడం కొంచెం ఇబ్బందిగా ఉంటుంది. మొత్తానికి ఈ సినిమా షార్ట్ ఫిల్మ్ కి ఎక్కువ మూవీకి తక్కువగా ఉంది. అయితే కథని మరింత ప్రాపర్ గాడీల్ చేసి మూవీగా నిలిచేది.

## ప్రభాస్ "స్పిరిట్" ఫస్ట్ లుక్ పోస్టర్లో ఇది గమనించారా




గ్లోబల్ స్టార్ ప్రభాస్ – సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో రాబోతున్న చిత్రం స్పిరిట్'. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న ఈ చిత్రం తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో రూపొందించనున్నారు. టీ–సిరీస్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్న ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ పాత్రలో నటించనున్నారు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతో చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు సందీప్. అంతే కాకుండా సందీప్ గత చిత్రాల్లో హీరో క్యారెక్టరైజేషన్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. దీంతో ఈసారి ప్రభాస్ మాస్ అవతార్ నెక్ట్స్ లెవెల్ లో ఉండబోతుందని జోరుగా చర్చ నడుస్తోంది.కాగా ఈ సినిమాలో ప్రభాస్ కి జోడీగా యానిమల్ ఫేమ్ " త్రిప్తి డిమ్రి " నటించనుంది. వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్ ముఖ్యపాత్రలు పోషిస్తుండగా.. బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో నటించనున్నారని సమాచారం. సీరియస్ కాప్ స్టోరీ అంటూ ప్రతి ఇంటర్వ్యూలో ఓ రేంజ్ ఎలివేషన్ ఇస్తున్నాడు సందీప్ రెడ్డి వంగా. రీసెంట్ గానే ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా వాయిస్ నోట్ రిలీజ్ చేయగా ఫుల్ వైరల్ అయ్యింది. ఈ సినిమా అనౌన్స్ మెంట్ వచ్చినప్పటి నుంచి అభిమానులు సినీ వర్గాల్లోనే కాకుండా అభిమానుల్లో సైతం ఫుల్ బజ్ నెలకొంది. దాంతో ఫ్యాన్ మేడ్ పోస్టర్లు, ఏఐ ఫోటోలతో సోషల్ మీడియాలో డార్లింగ్ ఫ్యాన్స్ రచ్చ లేపుతున్నారు.ఇప్పుడు లేటెస్ట్ గా న్యూ ఇయర్ సందర్భంగా మూవీ యూనిట్ అదిరిపోయే సర్ ప్రైజ్ ఇచ్చింది. అభిమానుల నిరీక్షణకు తెరదించుతూ ఈ సినిమా ఫస్ట్ అఫీషియల్ పోస్టర్ ను విడుదల చేసింది. డైరెక్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఈ పోస్టర్ రిలీజ్ చేశారు.అందులో "భారతీయ సినిమా.. మీ అజానబాహుడిని వీక్షించండి. హ్యాపీ న్యూ ఇయర్ 2026" అని క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్టర్లో ప్రభాస్ షర్ట్ లేకుండా ఒంటి నిండా గాయాలతో ఓ కిటికీ దగ్గర నిల్చొని ఉండగా..


### మరో సస్పెన్స్ థ్రిల్లర్‌తో యంగ్ హీరో.. హ్యాట్రిక్ హిట్ కొట్టేనా




తెలుగు సినీ పరిశ్రమకు 'అందాల రాక్షసి' సినిమాతో ఎంట్రీ ఇచ్చారు "నవీన్ చంద్ర". ఆరంభం నుంచే వైవిధ్యమైన సినిమాలను ఎంచుకుంటూ టాలెంటెడ్ నటుడిగా పేరు తెచ్చుకున్నారు. కొంతకాలం నుంచి మంచి సినిమాలే చేస్తున్నప్పటికీ సరైన రీతిలో హిట్ పడలేదు. ఇటీవల 'షో టైమ్', '28 డిగ్రీల సెల్సియస్', 'లెవన్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను పలకరించిన ఆయన.. తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం వరుసగా సినిమాలు చేసుకుంటూ వస్తోన్న నవీన్ ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్టులను ప్రకటిస్తున్నాడు.కేవలం హీరోగానే కాకుండా విభిన్న పాత్రలతో సైతం ఆడియన్స్ ని అలరిస్తున్నారు ఈ యంగ్ హీరో. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత, బాలకృష? వీర సింహారెడ్డి చిత్రాల్లో ముఖ్య పాత్రలు చేసి మెప్పించారు. రీసెంట్ గానే రవితేజ నటించిన మాస్ జాతర చిత్రంలో కూడా అదరగొట్టారు. అంతే కాకుండా తెలుగులోనే కాకుండా ఇటీవలే కన్నడ ఇండస్ట్రీలోనూ గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు. కిచ్చా సుదీప్ హీరోగా వచ్చిన మార్క్ చిత్రంలో కనిపించారు.ఇప్పుడు 'షో టైమ్', 'లెవన్' వంటి మూవీస్ తో మంచి హిట్స్ అందుకున్న ఈ యంగ్ హీరో.. హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రాలతో రాణిస్తున్నారు. ఇప్పుడు కొత్తగా నిజ జీవిత సంఘటనల ఆధారంగా మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌తో కూడిన సినిమాతో ప్రేక్షకులను భయపెట్టేందుకు రెడీ అవుతున్నారు. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం "హనీ". ఈ సైకలాజికల్ హారర్ మూవీకి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా.. ఓవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీకి అజయ్ అరసాడ సంగీతం అందిస్తున్నారు. కాగా.. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రపంచవ్యాప్తంగా కానుంది.

# పవన్ కళ్యాణ్ సురేందర్ రెడ్డి ప్రాజెక్ట్‌పై ఆసక్తికర చర్చ .. సమాజం, నాయకత్వం కేంద్రంగా కథ

తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న పవన్ కళ్యాణ్, ప్రస్తుతం రాజకీయాలతో పాటు సినిమాలని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నప్పటికీ, మరోవైపు అభిమానుల కోసం కమిటైన సినిమాలను పూర్తి చేస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. గత ఏడాది 'ఓజీ' సినిమాతో భారీ అంచనాలు రేకెత్తించిన పవన్ కళ్యాణ్, ఈ ఏడాది 'ఉస్తాద్ భగత్ సింగ్'తో మరోసారి బాక్సాఫీస్‌ను టార్గెట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, తాజాగా ఆయన దర్శకుడు సురేందర్ రెడ్డితో చేయబోయే కొత్త సినిమా గురించి న్యూ ఇయర్ సందర్భంగా ఓ అప్డేట్ బయటకు రావడం సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది.ఈ ప్రాజెక్ట్ ఖరారైన విషయాన్ని దర్శకుడు సురేందర్ రెడ్డి స్వయంగా ధ్రువీకరించడంతో, సినిమా ఎలాంటి కథతో రూపొందబోతోందనే అంశంపై ఆసక్తి పెరిగింది. అందుతున్న సమాచారం ప్రకారం, ఈ చిత్రం సమాజం ఎలా ఉండాలి, ప్రజల పాత్ర ఏమిటి, నాయకులు ఎలా వ్యవహరించాలి అనే అంశాలను కేంద్రంగా చేసుకుని రూపొందనున్నట్లు తెలుస్తోంది. అంటే ఇది కేవలం



యాక్షన్ ఎంటర్‌టైనర్ కాకుండా, ఆలోచింపజేసే సామాజిక–రాజకీయ నేపథ్యం ఉన్న సినిమా అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ ఎలాంటి పాత్రలో కనిపిస్తారన్నది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ఆయన ముఖ్యమంత్రి పాత్రలో కనిపిస్తారా? అనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. రాజకీయంగా ప్రస్తుతం కీలక పదవిలో ఉన్న పవన్ కళ్యాణ్, అదే తరహా పాత్రను తెరపై ఆవిష్కరిస్తే సినిమాకు సహజంగానే భారీ హైప్ ఏర్పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.సినీ మేధావుల అభిప్రాయం ప్రకారం, పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు ఉంది.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com